



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును




సంప్రదించవలసిన నెంబర్లు

కె. అబేద్నేగో(రాజు బాబు ) : 9985998066

సిహెచ్. సురేష్ : 9959996243

RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 144 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 15 ఫిబ్రవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


### ప్రస్తుత పరిస్థితుల్లో

# మెరుగైన బడ్జెట్ ఇది

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. “ఆదాయం తక్కువ – ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల నుంచి ఎక్కువ ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది.

**రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే**

హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014–19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది. అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. ఇక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది.

**గతంలో ఉన్నట్లే నిక్కచ్చిగానే ఉంటా**

ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ఇచ్చే మిగతా .. 2లో..

# పుల్వామా దాడికి ఏడేళ్లు..

## ప్రధాని నరేంద్ర మోదీ నివాళి



**విశ్వం వాయిస్ న్యూస్ :** పుల్వామా దాడి జరిగి ఏడేళ్లు అవుతున్న సందర్భంగా అమర వీరులకు ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నివాళులర్పించారు. 2019 ఫిబ్రవరి 14న జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై ఉగ్రవాదులు భీకర దాడికి తెగబడిన విషయం తెలిసిందే. నాడు ఆ ఘటనలో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. నాటి ఘటనను ప్రధాని మోదీ గుర్తుచేసుకుంటూ.. వారి త్యాగాన్ని భారత్ ఎన్నటికీ మరిచిపోదన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టే మన భద్రతా దళాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద శత్రువని.. దానిని పూర్తిగా నిర్మూలించేందుకు భారత్ కట్టుబడి ఉందని అన్నారు. ‘పుల్వామా ఉగ్ర దాడిలో ప్రాణాలర్పించిన సైనికులకు మిగతా .. 2లో..

### ఇండిగో విమానానికి

# బాంబు బెదిరింపు




**విశ్వం వాయిస్ న్యూస్ :** ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టించింది. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నుంచి మేఘాలయాలోని షిల్లాంగ్ బయలుదేరాల్సిన విమానానికి మిగతా .. 2లో..

### ఏపీపీఎస్సీలో అక్రమాలపై

# సిట్ ఏర్పాటు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీపీఎస్సీలో అక్రమాల దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 27/2018 నోటిఫికేషన్ నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఈ ఏడాది ఫిబ్రవరి 11న హైకోర్టులో రిట్ అపీల్, అనుబంధ పిటిషన్లు మిగతా .. 2లో..

### అస్సాంలో

# ప్రధాని మోదీ పర్యటన


### రోడ్డుపైనే విమానం ల్యాండింగ్ చారిత్రక ఘట్టం




**విశ్వం వాయిస్ న్యూస్ :** అస్సాంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా అరుదైన, చారిత్రక ఘటన చోటుచేసుకుంది. దిబ్రూగఢ్ జిల్లాలోని మోరాన్ బైపాస్ సమీపంలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ప్రత్యేక మిగతా .. 2లో..

### అమెరికాలో భారత విద్యార్థి

# అదృశ్యం




**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యమయ్యాడు. కర్ణాటకకు చెందిన సాకేత్ శ్రీనివాసయ్య (22) ఫిబ్రవరి 9 నుంచి కన్పించకుండా పోయాడు. దీంతో అతడి కోసం పోలీసులు గాలింపుచర్యలు చేపట్టారు. సాకేత్ బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. అతడు చివరిసారిగా క్యాంపస్‌కు కిలోమీటరు మిగతా .. 2లో..

### ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి

# పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం

- పర్యాటక, సాంస్కృతిక రంగాలకు రూ. 439 కోట్ల కేటాయింపులపై హర్షం
- పర్యాటక శాఖకు బ్రాండింగ్, ప్రమోషన్, మార్కెటింగ్, ఈవెంట్స్ కోసం ఈ నిధులను ఖర్చు చేస్తామని పేర్కొన్న మంత్రి దుర్గేష్
- గడిచిన ఏడాదిన్నరలో రూ. 20,088 కోట్ల పెట్టుబడుల ఆకర్షణ.. తద్వారా 1,22,637 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం
- 7 యాంకర్ హబ్‌లు, 25 థీమాటిక్ సర్క్యూట్‌ల ఏర్పాటుకు శ్రీకారం
- గోదావరి పుష్కరాల ముందస్తు పనులకు రూ. 60 కోట్లు కేటాయింపులు.. మరిన్నినిధుల కోసం కేంద్ర సహకారం కోరుతామని స్పష్టం




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రవేశపెట్టిన 2026–27 ఆర్థిక బడ్జెట్ రాష్ట్ర పురోగతికి బాటలు వేసేలా ఉందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. శనివారం మీడియా పాయింట్‌లో మాట్లాడిన ఆయన, పర్యాటక, సాంస్కృతిక రంగాలకు బడ్జెట్‌లో రూ. 439 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు, వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడుకు, టెక్నాలజీలో అద్భుతాలు సృష్టించిన మంత్రి నారాలోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇది సమగ్రమైన బడ్జెట్ అని రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చి పురోగమన దిశలో వెళ్తున్న బడ్జెట్ గా మంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024–29 నూతన పర్యాటక పాలసీ రావడం, సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం ఒక విప్లవాత్మక నిర్ణయమని మిగతా .. 2లో..

### అప్పులు తగ్గించుకుని అభివృద్ధి దిశగా..

# 26 పునర్వ్యవస్థీకరించిన విధానాలు

## ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ‘ఈ రోజు మనం ఎంచుకున్న మార్గాలే... రేపటి మన భవిష్యత్తును నిర్ణయిస్తాయి’ అని అన్నారు ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్. శనివారం శాసనసభలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్ర ఆర్థికవ్యవస్థను జాగ్రత్తగా నిర్వహిస్తూ ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తున్నామని అందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను బడ్జెట్ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా గత ప్రభుత్వం అడ్డగోలుగా చేసిన అప్పులపై వడ్డీరేట్లు తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టినట్లు పయ్యావుల వివరించారు. వడ్డీ రేటుతో సంబంధం లేకుండా ఏకంగా 12.3 శాతం వరకు కూడా వైకాపా ప్రభుత్వం అప్పులు తెచ్చింది. రాష్ట్రానికి ఆర్థిక భారంగా పరిణమించిన ఆ వడ్డీ రుణాలను 9శాతం లేదా అంతకంటే తక్కువకు తీసుకురావడానికి వడ్డీ రేట్ల తగ్గింపు చర్యలను చేపడుతున్నాం. ఇప్పటివరకు రూ.43,298 కోట్ల రుణాలకు వడ్డీని తగ్గించి, సంవత్సరానికి రూ.327 కోట్లు ఆదా చేశాం. అదనంగా మరో రూ.1.2 లక్షల కోట్ల రుణాలపై మెరుగైన షరతులు పొందేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దీనిద్వారా సంవత్సరానికి సుమారు రూ.1,658 కోట్ల ఆదా అవుతుందని అంచనా. పంచాయతీలు, మిగతా .. 2లో..

### త్వరలో ఇరాన్ పాలనలో

# మార్పులు జరిగే అవకాశం

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా–ఇరాన్ మధ్య కొనసాగుతోన్న ఉద్రిక్తతల నేపథ్యంలో యూఎస్ సైన్యం ఇప్పటికే ఇరాన్‌ను చుట్టుముట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై సైనిక చర్య అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మిగతా .. 2లో..

### రైతన్నా మీకోసం పంచసూత్రాలతో

# వ్యవసాయానికి ఊపిరి

- రైతును “రాజు”గా నిలబెట్టే దిశగా 2026-27 వ్యవసాయ, అనుబంధ శాఖల బడ్జెట్
- స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అగ్రిటెక్, నీటి భద్రతపై ఫోకస్
- వ్యవసాయం లాభసాటి అయితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది
- యువతను వ్యవసాయం వైపు తిప్పేలా లాభదాయక వృత్తిగా మార్పు
- డిమాండ్ ఆధారిత పంటల వైపు ప్రోత్సాహం
- పోలవరం నుంచి వెలిగొండ వరకు ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం
- ఖరీఫ్ ముందస్తు సాగు, తుఫానుల ప్రభావం తగ్గింపు లక్ష్యం
- రూ.53,752.12 కోట్లతో బడ్జెట్‌ను ప్రకటించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** “రైతన్నా మీకోసం” కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచసూత్రాల అమలుతో రాష్ట్ర వ్యవసాయానికి కొత్త ఊపిరి పోస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అసెంబ్లీలో తెలిపారు. శనివారం శాసనసభలో 2026–27 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయ & అనుబంధ శాఖలకు మొత్తం రూ.53,752.12 కోట్లు బడ్జెట్ మిగతా .. 2లో..

# బీసీలకే సింహ భాగం

### బడ్జెట్ కేటాయింపులపై మంత్రి సవిత సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** బీసీల అభ్యున్నతి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందని, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వెనుకబడిన వర్గాల సంక్షేమానికి చరిత్రలో కనీవినీ ఎరుగని కేటాయింపులు చేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వ్యక్తం చేశారు. మూడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రవేశ పెట్టిన మూడు బడ్జెట్లోనూ నిధుల కేటాయింపులు పెంచుకుంటూ వెళుతున్నామన్నారు. నూతన బడ్జెట్‌లో ఆదరణ 3.0 పథకానికి మరో రూ.1000 కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తంచేశారు. 2026–27 బడ్జెట్‌లో రూ.51,021 లక్షల కోట్లు మిగతా .. 2లో..

### సకుటుంబ సమేతంగా

# కనుల విందు

- గుంటూరు, విజయవాడ పార్లమెంటు సెగ్మెంట్ల ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు,
- వారి కుటుంబసభ్యులతో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశం



**విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజాప్రతినిధులంతా సకుటుంబంగా తరలిరావడంతో మధ్యాహ్నం వేళ ఆత్మీయ కలయిక కనుల విందుగా జరిగింది. ఉండవల్లి నివాసంలో శనివారం మధ్యాహ్నం గుంటూరు, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాల పరిధి ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, వారి కుటుంబసభ్యులతో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశం మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ఇది

నివేదిక వారి పనితీరుకు నిలువుటద్దం. నేను గతంలో ఉన్నట్లు నిక్కచ్చిగానే ఉంటా. మారకపోతే వాళ్లకే నష్టం. మొత్తం 9 పారామీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా. వారికి తెలియని ఇంకొన్ని పారామీటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. లోకేశ్ తన పని తాను చేస్తున్నాడు. నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారు" అని చంద్రబాబు తెలిపారు.

## అస్సాంలో ప్రధాని మోదీ పర్యటన

విమానం రోడ్డుపైనే సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్ స్ట్రిప్‌ను జాతీయ రహదారిపై ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో యుద్ధవిమానాలు లేదా ప్రత్యేక విమానాలు దిగేందుకు వీలుగా ఈ సదుపాయం రూపొందించబడింది. ఈశాన్య భారతదేశంలో ఈ తరహా ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ఏర్పాటు కావడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రధాని మోదీ విమానం రహదారిపై దిగడం ద్వారా ఈ ఫెసిలిటీ సామర్థ్యాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించినట్లైంది. రక్షణ, అత్యవసర సేవల దృష్ట్యా ఈ సదుపాయం ఎంతో కీలకమని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ఈశాన్య ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యత మరోసారి స్పష్టమైంది.

## ఏపీపీఎస్సీలో అక్రమాలపై సిట్ ఏర్పాటు

దాఖలు అయ్యాయి. ఈ క్రమంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు సీఐడీ ఐజీ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సిట్‌లో మరో సభ్యుడిగా సీఐడీ ఎస్పీ కె.చక్రవర్తిని నియమించారు. దర్యాప్తునకు సంబంధించి సోదాలు చేసేందుకు, ఆధారాల స్వాధీనానికి సిట్‌కు అన్ని అధికారాలు ఇచ్చారు. దర్యాప్తు అవసరాలకు ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా అధికారుల నియామకానికి వెసులుబాటు కల్పించారు. ఈ ఏడాది మార్చి 16లోగా సిట్ తన నివేదికను హైకోర్టుకు సమర్పించాలని సూచించారు.

## అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యం

దూరంలో ఉన్న లేక్ అంజా సమీపంలో కన్పించినట్లు తెలుస్తోంది. అక్కడ అతడి పాస్‌పోర్టు, ల్యాప్‌టాప్ ఉన్న బ్యాక్‌ప్యాక్‌లను అధికారులు గుర్తించారు. అతడిని గుర్తించేందుకు స్నేహితులతో కలిసి స్థానిక అధికారులు గాలిస్తున్నారు. ఈ ఘటనపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. సాకేత్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నామని, వారికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చింది. అమెరికా అధికారులతోనూ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.

## మార్పులు జరిగే అవకాశం

వెల్లడించారు. ఆ దేశంలోని పాలనలో మార్పు జరగడం వల్లే అక్కడి పరిస్థితులు చక్కదిద్దుకుంటాయని.. అదే ఉత్తమమైన విషయమని అభిప్రాయపడ్డారు. త్వరలోనే అదికూడా జరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు. 47 ఏళ్లుగా చర్చల పేరుతో వారు మాట్లాడుతూనే ఉన్నారని.. ఈలోగా ఎంతో మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ట్రంప్ అన్నారు. ఇకపై ఈ విషయంలో ఆలస్యం చేయదలుచుకోలేదని పేర్కొన్నారు. అయితే నూతన పాలకులను ఇరాన్ ప్రజలే ఎన్నుకుంటారన్నారు. అణు ఒప్పందంపై ప్రస్తుతం ఇరాన్‌తో జరుగుతోన్న చర్చలు విజయవంతమవుతాయని తాను భావిస్తున్నానని.. కానీ అవి విఫలమైన రోజు ఇరాన్ చరిత్రలో ఓ చెడు రోజుగా నిలిచిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు సూచించినట్లు తెలిపారు. అగ్రరాజ్యానికి చెందిన యుద్ధ విమాన వాహక నౌకలను ఇరాన్ వైపు తరలివస్తున్న సమయంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడంతో.. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని పశ్చిమాసియా దేశాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి.

**ఆందోళనలు కొనసాగించండి: యువరాజు రెజా పహ్లావి**

ఇరాన్‌లో నిరసనలు మరింత తీవ్రం చేయాలని ప్రవాసంలో తలదాచుకున్న ఆ దేశ యువరాజు రెజా పహ్లావి ప్రజలకు పిలుపునిచ్చారు. నిరసనకారులపై ఇటీవల ప్రభుత్వం చేపట్టిన అణచివేత చర్యలకు వ్యతిరేకంగా ప్రజలంతా వీధుల్లోకి వచ్చి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయాలన్నారు. ఇరాన్ ప్రజలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహా ప్రపంచ దేశాలు అండగా ఉంటాయని పేర్కొన్నారు.

## పుల్వామా దాడికి ఏడేళ్లు..

నివాళులర్పిస్తున్నాను. వారి అత్యున్నత త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరిచిపోదు. ఉగ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కోడానికి బలమైన, సురక్షితమైన దేశాన్ని నిర్మించడం కోసం భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది' -ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

'పుల్వామా ఉగ్ర దాడిలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల అంకితభావం, సంకల్పం, దేశ సేవ, ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోతాయి. మాతృభూమి సార్వభౌమత్వం, సమగ్రత కోసం గొప్ప త్యాగం చేసిన ధీర జవాన్లు, వారి కుటుంబాలను చూసి భారత్ ఎప్పుడూ గర్వపడుతోంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం తన పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది' - హోంమంత్రి అమిత్ షా

'2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సీఆర్పీఎఫ్ జవాన్లకు నివాళులు అర్పిస్తున్నాను. వారి కుటుంబాలకు దేశం ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుంది. భారత్‌కు ఉగ్రవాదం కలిగిస్తోన్న తీవ్రమైన ముప్పును వారి త్యాగం ఎప్పటికీ గుర్తుచేస్తూనే ఉంటుంది. ఉగ్రవాదాన్ని నిర్మూలించి, దేశాన్ని సురక్షితంగా మార్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది' - రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

'2019లో పుల్వామాలో జరిగిన ఉగ్ర దాడిలో అమరులైన మన సైనికులు ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోతారు. వారు చేసిన అత్యున్నత త్యాగానికి దేశం ఎప్పటికీ వారికి రుణపడి ఉంటుంది' - కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## బాంబు బెదిరింపు

బాంబు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన సిబ్బంది ప్రయాణికులను కిందకు దింపేశారు. ప్రస్తుతం భద్రత పరమైన తనిఖీలు కొనసాగుతున్నాయి. కోల్‌కతా విమానాశ్రయం నుంచి ఇండిగో విమానం ఉదయం 9:15 గంటలకు షిల్లాంగ్ బయలుదేరేందుకు సిద్ధంగా ఉంది. బోర్డింగ్ సమయంలో విమానం సిబ్బంది టాయిలెట్ కంపార్ట్‌మెంట్‌లో ఓ టిష్యూ పేపర్‌ను గుర్తించారు. దానిపై విమానంలో బాంబు అమర్చినట్లు బెదిరింపు నోట్ రాసి ఉంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ప్రయాణికులను కిందకు దింపేశారు. విమానాశ్రయ అధికారులకు సమాచారం అందించగా.. విమానాన్ని ఐసోలేషన్ బే ఏరియాకు తరలించారు. ప్రస్తుతం సంబంధిత అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ ఘటనపై ఇండిగో ప్రతినిధి స్పందించారు. దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

## పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం

మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. పర్యాటక రంగ ప్రగతికి తాము గడిచిన ఏడాదిన్నర కాలంలో వివిధ రాష్ట్రాల్లో రోడ్ షోలు, రీజినల్ ఇన్వెస్టర్ సమ్మిట్ లు నిర్వహించి 117 ఎంవోయూల ద్వారా రూ. 20,088 కోట్ల పెట్టుబడులను ఆకర్షించామన్నారు.తద్వారా సుమారు 1,22,637 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం అయ్యిందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రూ. 6,681 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ బడ్జెట్ గడిచిన ఏడాదిన్న కాలంలో వస్తోన్న విప్లవాత్మక సంస్కరణలకు ఒక రూపం ఇచ్చే బడ్జెట్ గా అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ల సహకారం అద్భుతంగా ఉందని.. ఇప్పటికే 8 ప్రాజెక్టులకు రూ. 428 కోట్ల కేంద్ర గ్రాంట్ లభించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో మరిన్ని కేంద్ర ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్యాటకాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో పర్యాటకులు ఎక్కువ రోజులు బస చేసేలా విశాఖపట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో 7 యాంకర్ హబ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. భక్తులు కేవలం దర్శనం చేసుకొని వెళ్ళిపోకుండా చుట్టుపక్కల ప్రాంతాలను సందర్శించేలా 25కు పైగా థీమాటిక్ సర్క్యూట్‌లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఏపీని ఒక బ్రాండ్ గా మార్చేందుకు, ఇన్ బౌండ్ టూరిస్ట్ ల సంఖ్య పెంచాలన్న ఉద్దేశంతో విశాఖ ఉత్సవ్, అనకాపల్లి ఉత్సవ్, అరకు ఉత్సవ్, గండికోట ఉత్సవ్, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్ వంటి 60కి పైగా ఉత్సవాలను ఏడాది పొడవునా ఘనంగా నిర్వహిస్తున్నామని మంత్రి దుర్గేష్ చెప్పారు. రాబోయే 2027 గోదావరి పుష్కరాల ముందస్తు పనుల కోసం ఈ బడ్జెట్‌లో రూ. 60 కోట్లు కేటాయించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.తొలుత కార్యక్రమాలు మొదలుపెట్టాక కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా గోదావరి పుష్కరాలకు కోరుతామని స్పష్టం చేశారు. ఏపీ అనేది నిజమైన డెస్టినేషన్ సెంటర్ గా పేర్కొన్న మంత్రి దుర్గేష్ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ను మరింత పెంచుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో 2026 ఫిబ్రవరి 13న విశాఖపట్నంలో జరిగిన నేషనల్ ట్రావెల్ మార్ట్ కు దేశం నలుమూలల నుండి ట్రావెల్ ఆపరేటర్లు దాదాపు 700 మంది రావడం జరిగిందన్నారు. ఇప్పటివరకురాని వారు కూడా ఆ కార్యక్రమానికి వచ్చారన్నారు.. ఏడాదిన్నర కాలంలో ఏపీలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది కాబట్టి తాము వచ్చామని వారు చెప్పినట్లుగా మంత్రి దుర్గేష్ వివరించారు. రాబోయే రోజుల్లో ఇన్ బౌండ్ టూరిజం పెంచేందుకు కృషి చేస్తామని టూర్ ఆపరేటర్లు చెప్పారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. హోటల్స్, రిసార్ట్స్ మాత్రమే కాదు వెల్ నెస్ సెంటర్లు, అడ్వెంచర్ స్పోర్ట్స్, ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక శాఖను కేవలం వినోద సాధనంగా కాకుండా, రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమైన 'గ్రోత్ ఇంజిన్'గా మార్చడమే తమ లక్ష్యమన్నారు. విశాఖ, తిరుపతిలను ప్రపంచస్థాయి పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. రహదారులకు సంబంధించి గతంలో జనసేన పార్టీ గుడ్ మార్నింగ్ సీఎం అనే పేరుతో నాటి ప్రభుత్వాన్ని నిద్దర లేపే విధంగా నిర్వహించిందన్నారు.. ఎక్కడెక్కడ రోడ్లు లేవో అలాంటి ప్రాంతాలను హాష్ ట్యాగ్ ద్వారా తెలిపామన్నారు. గత ప్రభుత్వం ఏ రోజూ కూడా తట్టెడు మట్టి వేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం చేపట్టి గుంతలు పూడ్చామన్నారు. రహదారులను బాగు చేస్తున్నామన్నారు. డిప్యూటీ సీఎం నేతృత్వంలో గ్రామీణ, లింక్ రోడ్లను పూర్తి స్థాయిలో వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న రహదారులను బాగు చేసేందుకు బడ్జెట్‌లో వేలాది కోట్లు కేటాయించి, 6,036 కి.మీల రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పినట్లుగా ఉచిత బస్సుల్లో జనవరి 26 నాటికి 40 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని వివరించారు. కేంద్ర ప్రభుత్వ 'పూర్వోదయ' పథకం కింద విశాఖ, అరకు ప్రాంతాల్లో ఈ-బస్సులను ప్రవేశపెట్టనున్నామన్నారు. అంతేకాదు ఈ పథకం క్రింద ఈస్ట్ కోస్ట్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ముఖ్యోద్దేశం కాగా ఏపీలో విశాఖతో పాటు అరకు వ్యాలీ అభివృద్ధి చెందుతుందన్నారు..అంతేకాదు ఫ్లెమింగో ఏరియాలో పక్షుల సందర్శన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయే మూడేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 50,000 గదుల లభ్యత ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. "హెల్తీ, వెల్తీ, హ్యాపీ" అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు.

## 26 పునర్వ్యవస్థీకరించిన విధానాలు

మున్సిపాలిటీలను బలోపేతం చేయడానికి ఆర్థిక సంఘం గ్రాంట్ల కింద రూ.3,797 కోట్లను విడుదల చేశాం. 12 జూన్ 2024 నాటికి పెండింగ్‌లో ఉన్న రూ.24,811 కోట్ల బకాయిలను క్లియర్ చేశాం. సాగునీరు, రహదారులు, ఇతర పనులకు రూ.37,030 కోట్లను చెల్లించి ఆర్థిక కార్యకలాపాలను పునరుద్ధరించాం. 163 కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.18,701 కోట్లు విడుదల చేసి, వాటిలో 85 పథకాలను తిరిగి మళ్లీ అమలయ్యేలా చేస్తున్నాం. దీని ఫలితంగా కేంద్ర ప్రభుత్వ నిధుల విడుదల మరింత పెరిగింది. ఆంధ్రప్రదేశ్ వెల్త్ ఫండ్‌ను రూ.100 కోట్ల సీడ్ కార్పస్ ఏర్పాటుచేయాలని ప్రతిపాదిస్తున్నా. దేశవ్యాప్తంగా ఉన్న అవకాశాలలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడిదారులను ఆహ్వానించి రాష్ట్రానికి సంపద సృష్టించే దిశగా ముందుకుసాగుతున్నాం.

**కూటమి ప్రభుత్వ సంస్కరణలు**

పరిపాలను మరింత వేగవంతం చేయడానికి కూటమి ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకొచ్చింది. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆర్థిక మంత్రి వాటిని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' సిద్ధాంతానికి అనుగుణంగా ప్రభుత్వంలోని చట్టాలు, నియమాలు, నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వుల సమీక్ష. పరిపాలనా ప్రక్రియల సరళీకరణ, పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పౌర సేవల మెరుగుదల.

కేంద్ర ప్రభుత్వ విధానానికి అనుగుణంగా రాష్ట్ర పబ్లిక్ సెక్టార్ సంస్థలు ట=వణా డిజిటల్ ఫ్లాట్‌ఫాంల ద్వారా బిల్ డిస్కౌంటింగ్ విధానం.

స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కింద 2025-26లో 12 ఫిబ్రవరి 2026 నాటికి ఆంధ్రప్రదేశ్ రూ.6,544 కోట్లను పొందింది. మార్చి 31 నాటికి మరో రూ.1,438 కోట్లు అందుకోనుంది. ఇది 2023-24లో పొందిన రూ.4,090 కోట్లతో పోలిస్తే దాదాపు ఇది రెట్టింపు.

దేశంలో తొలిసారిగా 'రీ-ఇమాజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'ను నిర్వహించడం ద్వారా ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు మార్గం సుగమమవడంతో పాటు, ప్రైవేటు పెట్టుబడులు ఆకర్షించేందుకు ఆస్కారం ఏర్పడింది.

రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పోటీతత్వంతో ముందుకుతీసుకెళ్లేందుకు 26 పునర్వ్యవస్థీకరించిన విధానాలను ప్రవేశపెట్టాం. వాటిలో ముఖ్యమైనవి..

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి విధానం (4.0)

ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ, పారిశ్రామిక వేత్తల అభివృద్ధి విధానం (4.0)

ఆంధ్రప్రదేశ్ సమగ్ర స్వచ్ఛ ఇంధన విధానం ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణ, స్టార్టప్ విధానం (4.0)

**ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం**

ఈ విధానాలు రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూలమైన, స్థిరమైన, సమగ్ర అభివృద్ధి సాధించే రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు తీసుకెళ్తాయి.

## బీసీలకే సింహ భాగం

బీసీ సంక్షేమానికి కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడారు. 2026-27 బడ్జెట్ అన్ని వర్గాల వారికి అనుకూలమైనదన్నారు. ముఖ్యంగా బీసీల ఉన్నతికి బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. 2024-25 బడ్జెట్ లో రూ.39,007 కోట్లు, 2025-26 బడ్జెట్ 47,456 కోట్లు, 2026-27 బడ్జెట్లో 51,021 కోట్లు కేటాయించారన్నారు. అందులో ఈడబ్ల్యూఎస్ సంక్షేమానికి రూ.10,669 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. 2025-26లో రూ.10,614 కోట్లు, 2024-25లో రూ.10,273.80 కోట్లు కేటాయించామన్నారు. నూతన బడ్జెట్‌లోనూ ఆదరణ 3.0 పథకానికి మరో రూ.1000 కోట్లు, చేనేతలకు, సెలూన్లకు ఉచిత విద్యుత్ కోసం రూ.150 కోట్లు, రూ.50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. ఇలా ఏటా బీసీ సంక్షేమానికి నిధులు కూటమి ప్రభుత్వం కేటాయింపులు పెంచుతూ వస్తోందన్నారు. చరిత్రలో ఎరుగని విధంగా, సింహాభాగం నిధులు బీసీల సంక్షేమానికి కేటాయించామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ ఇటువంటి కేటాయింపులు చేయలేదన్నారు. రాయలసీమ ను గ్లోబల్ హార్టీ కల్చర్ గా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం రూ.30 వేల కోట్లు కేటాయిస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా బడ్జెట్ ను రూపకల్పన చేశామన్నారు. వ్యవసాయానికి, పారిశ్రామిక రంగానికి కూడా ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ లో నిధులు కేటాయించామన్నారు, బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సీఎం చంద్రబాబుకు, ఆర్థిక మంత్రి పయ్యావులకు మంత్రి సవితకు ఆ ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.

## సకుటుంబ సమేతంగా కనుల విందు

నిర్వహించారు. కుటుంబసభ్యులను స్వాగతించిన లోకేష్, వారితో ఆత్మీయంగా మాట్లాడారు. చిన్నపిల్లలతో కబుర్లు చెబుతూ సరదాగా గడిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు, రాజకీయాలకు దూరంగా కుటుంబ విషయాలు, బాగోగులు, విద్య, క్రీడల గురించిన అర్థవంతమైన చర్చలు సాగాయి. చదువు, కెరీర్ ఒక్కటే జీవితం అని అందరూ భావిస్తున్నారని, స్పోర్ట్స్ కూడా కెరీర్ గా పిల్లలు ఎంచుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని లోకేష్ సూచించారు. అంతా కలిసి ఒకేచోట భోజనం చేస్తూ, మాట్లాడుకున్నారు. మొత్తం నాయకులంతా తమ కుటుంబాలతో తరలి రాగా ఆహ్లాదకరమైన వాతావరణంలో వనభోజనాల్లా కనుల-విందు-గా సాగింది. లీడర్లు తనకు ఇచ్చిన వినతుల లేటెస్ట్ స్టేటస్ రిపోర్టులను లోకేష్ స్వయంగా వారికి అందజేశారు. తన నియోజకవర్గమైన మంగళగిరి చేనేతను ప్రమోట్ చేయడంలో ఏ ఒక్క అవకాశాన్నీ వదలని మంత్రి నారా లోకేష్.. ప్రజాప్రతినిధుల కుటుంబసభ్యులకు మంగళగిరి చేనేత చీరలు కానుకగా అందించారు. ఈ ఆత్మీయ కలయికకు గుంటూరు ఎంపీ -కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ (తెనాలి-జనసేన), ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ), ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు), బూర్ల రామాంజనేయులు (ప్రత్తిపాడు), గల్లా మాధవి (గుంటూరు వెస్ట్), నసీర్ అహ్మద్ (గుంటూరు ఈస్ట్), ఆలపాటి రాజేంద్రప్రసాద్ (ఎమ్మెల్సీ), విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య (నందిగామ), శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట), వసంత వెంకట కృష్ణప్రసాద్ (మైలవరం), కొలికపూడి శ్రీనివాసరావు (తిరువూరు), బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్) , గద్దె రామమోహన రావు (విజయవాడ ఈస్ట్), పంచుమర్తి అనురాధ (ఎమ్మెల్సీ) కుటుంబసభ్యులతో హాజరయ్యారు.

## వ్యవసాయానికి ఊపిరి

ప్రతిపాదిస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, 62 శాతం జనాభా వ్యవసాయ,అనుబంధ రంగాలపై ఆధారపడిన రాష్ట్రంలో రైతును "రాజు"గా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర- 2047 విజన్‌లో 'ఫార్మర్స్ అగ్రిటెక్' కీలక సూత్రంగా తీసుకొని AI, IoT, డ్రోన్లు, రోబోటిక్స్, ఉపగ్రహ సాంకేతికతతో వ్యవసాయాన్ని అధిక ఆదాయ రంగంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డిమాండ్ మార్పులకు అనుగుణంగా పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తూ, పురుగు మందులు,ఎరువుల అవశేషాలు లేని అధిక పోషక విలువల పంటల సాగే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పంట కోత అనంతర నష్టాలు తగ్గించి విలువ జోడింపు పెంచడం, గిట్టుబాటు ధరల కల్పన, ప్రకృతి వ్యవసాయం విస్తరణ, రైతు సేవా కేంద్రాల స్థాయిలో పంట ప్రణాళిక అమలు వంటి చర్యలతో రైతు ఆదాయం పెంచేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

**వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది**

వ్యవసాయ ప్రధానమైన మన రాష్ట్రంలో 62 శాతం జనాభా, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలపై ఆధారపడి ఉన్నారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షముగా ఉంటుంది. రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూల స్తంభంగా నిలిచిన వ్యవసాయ రంగాన్ని మరింత పటిష్ఠం చేసి, రైతును "రాజుగా" నిలబెట్టాలనే సంకల్పంతో, గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో చీణూ ప్రభుత్వంలో వ్యవసాయ, అనుబంధ శాఖలు మరింత పురోగతి సాధిస్తున్నాయి. యువత వ్యవసాయం వైపు మరలాలి అంటే, వ్యవసాయం లాభదాయక వృత్తిగా మారాలి. అందుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "స్వర్ణాంధ్ర 2047" సాధన కోసం రూపొందించిన పది సూత్రాలలో వ్యవసాయ రంగానికి సంబంధించి "ఫార్మర్స్ అగ్రిటెక" ముఖ్యమైన సూత్రంగా ఉంది. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్లు, రోబోటిక్స్, ఉపగ్రహ ఆధారిత వ్యవస్థల వంటి ఆధునిక సాంకేతికతల ద్వారా, వ్యవసాయాన్ని లాభదాయకంగా మరియు అధిక ఆదాయ రంగంగా తీర్చిదిద్దేందుకు గౌరవ ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేస్తున్నారు.

**డిమాండ్ ఆధారిత పంటలు, పోషక విలువలు, ప్రకృతి వ్యవసాయం**

ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పుల ఆధారంగా, డిమాండ్ ఆధారిత పంటలను రైతులు సాగు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకప్పుడు ప్రజలకి మూడు పూటలా తిండి దొరికితే చాలు, ఆ ప్రభుత్వాలు అత్యంత ప్రభావవంతమైన ప్రభుత్వాలుగా భావించబడేవి. కానీ నేడు అంతకుమించి, మన విజనరీ సీఎం గారు పురుగుమందులు, ఎరువుల అవశేషాలు లేని, అధిక పోషక విలువలు కలిగిన పంటలను సాగుచేసే ప్రధాన లక్ష్యంతో వ్యవసాయ రంగాన్ని నడిపించడం జరుగుతోంది. అందుకు, ప్రకృతి వ్యవసాయం, డిజిటల్ పద్ధతులు పాటించడం, సాంప్రదాయ పంటల నుండి అధిక ఆదాయం చేకూర్చే పంటల సాగువైపు పంటల మార్పిడి ప్రోత్సహించడం, పండిన పంటకి గిట్టుబాటు ధర కల్పించడం, పంట కోత అనంతర నష్టాలను తగ్గించడం, తద్వారా అధిక విలువ జోడించడం ఈ ప్రభుత్వం యొక్క ప్రాధాన్యాలుగా స్వీకరించాం.

**సాగునీటి భద్రత, ప్రాజెక్టుల పూర్తి దిశగా**

చేతికి వచ్చే పంటను కాపాడుకోవడానికి చినుకు కోసం రైతు ఆకాశం వైపు ఆశగా చూసే దౌర్భాగ్యం పోవాలి. వ్యవసాయం ఋతుపవనాలతో జూదం అనే నానుడి పోవాలి. అందుకు మా విజనరీ సీఎం గారి ముందుచూపుతో అటు స్థిరమైన సాగునీటి సౌకర్యాల కల్పన మరియు బిందు సేద్యం పై ప్రత్యేక దృష్టిసారించాం. పోలవరం, పట్టిసీమ, హంద్రీనీవా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వంశధార-నాగావళి అనుసంధానం, తోటపల్లి, మహేంద్రతనయ, చింతలపూడి ఎత్తిపోతల పథకం, వంశధార ఫేజ్-×ట××, శ్రీశైలం, ధవళేశ్వరం గేట్ల పునరుద్ధరణ, వెలిగొండ, తారకరామతీర్థసాగరం వంటి ప్రాజెక్టులు పూర్తి చేసి, ప్రతి ఎకరాకీ సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాము.

**రాష్ట్ర వ్యవసాయ రంగ ప్రగతి... కీలక గణాంకాలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర GSDP 17,62,357 కోట్ల రూపాయలు కాగా వ్యవసాయ రంగం వాటాగా 33.20 శాతం తో 5,39,454 కోట్ల రూపాయలు అందించింది. భారతదేశం యొక్క వ్యవసాయం వృద్ధి రేటు 0.80 శాతం కాగా, మనరాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలవలన, మనరాష్ట్ర వ్యవసాయరంగ వృద్ధి రేటు 7.83 శాతంగా నమోదయింది. దేశ వ్యవసాయరంగ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాటా 10 శాతం అని గర్వంగా తెలియజేస్తున్నాను.

వ్యవసాయ శాఖ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయం 57406 కోట్ల రూపాయలు (2025-26 మొదటి ముందస్తు అంచనా ప్రస్తుత ధరలలో) అందించింది. వృద్ధి రేటు పరంగా చూస్తే 3.91 శాతంగా నమోదయింది. స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో భాగంగా, ఈ రంగంలో 15 శాతం వార్షిక వృద్ధిని సాధించేందుకు 11 వ్యవసాయ పంటలను గ్రోత్ ఇంజన్లుగా గుర్తించాం. ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి ఇరవై వేల చొప్పున "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన" పథకం క్రింద, 2025-26లో రెండవ విడత వరకు 46.86 లక్షల మంది రైతు కుటుంబాలకు 6,309.44 కోట్ల రూపాయలు చెల్లించాం. 2026-27కు గాను 6,600 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో ప్రతిపాదించాం. ధాన్యం సేకరణకు సంబంధించిన పాత బకాయిలు 1,674.47 కోట్ల రూపాయలను చెల్లించి రైతులను ఆదుకున్నాము. గత ప్రభుత్వంలో, రైతుకు ఉన్న చేదు అనుభవాలను తొలగించి, 2025-26 సీజన్లో 51 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంతో పనిచేశాము. 11.02.2026 నాటికి 10,571 కోట్ల రూపాయలను 7,31,957 మంది రైతుల ఖాతాల్లో జమ చేశాము. అందులో 55 శాతం డబ్బులు 8 గంటలలోపు, 38 శాతం డబ్బులు 8 నుంచి 24 గంటలలో జమ చేశాము. "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో రైతుకి ఆదాయం పెంచేలా, రైతుసేవా కేంద్ర స్థాయిలో ప్రస్తుత రబీ, రాబోయే ఖరీఫ్, రబీ మూడు సీజన్లకు పంట ప్రణాళికను తయారు చేసి అమలు చేయడం జరుగుతుంది. కృష్ణా, గోదావరి డెల్టాలలో ఖరీఫ్ సాగు కాలాన్ని ముందుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము. దీనికి రైతుల సహకారం అవసరం. తద్వారా, కోత కాలంలో పంటలు తుఫానుల నుండి రక్షించబడతాయి.

# ఎడిటర్ వాయిస్

## తెలంగాణా రిజల్ట్
## ఏపీలో వైసీపీ సంగతేంటి?

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తన రాజకీయ దూకుడుని స్పష్టంగా ప్రదర్శించి ఆధిక్యతను చాటుకుంది. పంచాయతీ ఎన్నికలలో సత్తా చాటిన కాంగ్రెస్ మునిసిపల్ ఎన్నికల్లోనూ అదే తీరున తన బలాన్ని ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో విపక్షాలు బాగా తగ్గిపోవాల్సి వచ్చింది. అయినప్పటికీ రేసులో కాస్తా వెనకనైనా తాము కూడా ఉన్నామని బీఆర్ ఎస్ నిరూపించుకుంది. అధికారంలో ఉన్న పార్టీతో ఎన్నికల్లో పోరు అంటే ఆషామాషీ వ్యవహారం కాదు, అక్కడికి 15 దాకా మున్సిపాలిటీలను సొంతంగా గెలుచుకుంది అంటే బీఆర్ఎస్ రాజకీయ తెగువను మెచ్చుకోవాల్సిందే అని అంటున్నారు. అలాగే ఏడు వందలకు పైగా వార్డులను దక్కించుకుంది.

**ఏపీ మీద ప్రభావం :**

ఇక తెలంగాణా ఏపీ రెండూ పుష్కర కాలం క్రితం ఒక్కటే అన్న సంగతి తెలిసిందే. అక్కడ ఫలితాల ప్రభావం ఏపీ మీద కూడా కచ్చితంగా పడతాయి. తెలంగాణాలో 2023లో కేసీఆర్ ఓటమి పాలు అయ్యారు. ఏపీలో 2024లో వైసీపీ ఓటమి చెందింది. ఉప ఎన్నికల్లో లోకల్ బాడీ ఎన్నికల్లో వరస ఓటములు బీఆర్ఎస్ ని వెంటాడుతున్నాయి. మరి ఏపీలో కూడా వైసీపీ 2024 తరువాత పెద్దగా ఏ ఎన్నికలనూ ఫేస్ చేయలేదు, కానీ పులివెందులలో జగన్ సొంత ఇలాకాలో జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అప్రతిహత విజయం సాధించింది. దాంతో పాటు ఆ పక్కన ఉన్న మరో జెడ్పీటీసీని సొంతం చేసుకుంది. ఇవన్నీ ఇలా ఉంటే ఈ ఏడాది ఏపీలో జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో ఈ ఫలితాల ప్రభావం ఏ విధంగా ఉండబోతోంది అన్న చర్చ అయితే పెద్ద ఎత్తున సాగుతోంది.

**మందీ మార్బలం ఉన్నా :** తెలంగాణాలో బీఆర్ఎస్ మందీ మార్బలంతో బలంగానే ఉంది. ఆ పార్టీకి కేసీఆర్ అనే రాజకీయ దిగ్గజ నేత నాయకత్వం ఉంది. అలాగే కేటీఆర్, హరీష్ రావు వంటి జంట నాయకత్వాలు కూడా ఉన్నాయి. ఇక సీనియర్ నేతలు ఎంతో మంది ఉన్నారు, మాజీ మంత్రులు ఉన్నారు. పార్టీని నిరంతరం జనంలో ఉంచుతున్నారు అసెంబ్లీకి వెళ్తున్నారు అక్కడ కూడా కాంగ్రెస్‌ని నిలదీస్తున్నారు. బీఆర్ఎస్ కి జనాలు రెండు సార్లు పట్టం కట్టారు, 2023లో ప్రతిపక్ష హోదా కూడా ఇచ్చారు. ఇక బీఆర్ ఎస్ ఎంతలా కాంగ్రెస్ ని నిలువరిస్తుందో అంతా చూస్తూనే ఉన్నారు. కానీ కాంగ్రెస్ విజయాలను ఆపలేకపోతోంది. బీఆర్ఎస్ తో పోలిస్తే ఏపీలో వైసీపీ సంస్థాగతంగా బలహీనంగానే ఉంది అని అంటున్నారు. పైగా ఏక నాయకత్వమే ఉంది. అసెంబ్లీలో విపక్ష హోదా లేదు, ఉన్న 11 మంది సభకు గైర్ హాజరు అవుతున్నారు జగన్ మాట్లాడకపోతే ఎవరూ స్పందించే సీన్ లేదు, పార్టీని సొంతం చేసుకుని ముందుకు వచ్చే వారు బహు తక్కువ. వ్యూహాల లేమి వైసీపీకి మరో సమస్య. సెల్ఫ్ గోల్ వేసుకునే నాయకులే ఎక్కువ.

**పుర పోరులో గెలిచేది :** ఈ విధంగా ఉన్న వైసీపీ రాజకీయ నేపథ్యంలో ఏపీలో మునిసిపల్ ఎన్నికలు వస్తే గెలిచేది ఎవరు అన్న చర్చ వస్తోంది. ఏపీలో మూడు పార్టీలతో కూటమి బలంగా ఉంది. దాంతో సాలిడ్ ఓటు షేర్ మెజారిటీగా ఆ వైపు మళ్ళుతుంది. పైగా అధికారంలో ఉన్న పార్టీ. ఇక వైసీపీ విషయానికి వస్తే అధికార కూటమిని నిలువరించి బరిలో నిలబడగలరా అన్న చర్చ కూడా వస్తోంది. గట్టిగా నిలబడితే చాలు వైసీపీకి ఎంతో కొంత బలం వస్తుంది అని అంటున్నారు. కానీ కూటమి జోరుని చూసి వైసీపీలో పోటీకి



ఎంతమంది సిద్ధపడతారు అని అంటున్నారు. పైగా అధికారంలో ఉన్న పార్టీకే స్థానిక ఎన్నికల్లోనూ జనాలు జై కొడతారు అని అంటున్నారు. మొత్తానికి చూస్తే ఏపీలో పుర పోరులో నిలిచి గెలిచేందుకు వైసీపీ ఇప్పటి నుంచే భారీ వ్యూహాలతో అన్ని రకాల అస్త్రాలతో సిద్ధం కావాల్సి ఉంది అని అంటున్నారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## కల్వర్టును ఢీకొన్న వ్యాన్.. ముగ్గురి మృతి



**ఊర్కొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం తిమ్మన్నపల్లి శివారులో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కర్ణాటక నుంచి శ్రీశైలం వెళ్తున్న ఓ వ్యాన్ అదుపు తప్పి కల్వర్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. మృతులను కర్ణాటకకు చెందిన వారిగా గుర్తించారు. ప్రమాద సమయంలో వ్యాన్‌లో 10 మంది ప్రయాణికులు ఉన్నారు.


## కారుపై కంటెయినర్ పడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



**చిత్తూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మరో 10 నిమిషాల్లో ఇంటికి చేరుకోవచ్చని భావిస్తుండగా కారుపై కంటెయినర్ పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రాణాలు కోల్పోయారు. చిత్తూరు జిల్లా గుడిపాల మండలం 190 రామాపురం గ్రామానికి చెందిన దయానందం, మల్లికల మూడో కుమారుడు అనుదీప్(33) బెంగళూరులో విప్రో సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. శుక్రవారం నుంచి మూడు రోజులు సెలవులు ఉండటంతో శుక్రవారం వేకువజామున కారులో బయలుదేరారు. చిత్తూరు నగర శివారులోని ఇరువారం-యాదమరి నాలుగు రోడ్ల కూడలి వద్దకు కారు రాగానే.. ఎడమ వైపు నుంచి ఓ ద్విచక్రవాహనం దూసుకురావడంతో.. అటుగా వస్తున్న కంటెయినర్ ద్విచక్ర వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో కారుపై పడిపోయింది. దీంతో కారు పూర్తిగా నలిగిపోవడంతో అనుదీప్ అందులోనే మరణించారు. పోలీసులు, స్థానికులు కారు పైభాగాన్ని విద్యుత్తు కట్టర్, ఇనుప రాడ్ల సాయంతో తొలగించి మృతదేహాన్ని వెలికితీశారు. కంటెయినర్ లారీ డ్రైవర్ కుమార్, వేలూరుకు చెందిన ద్విచక్రవాహనం నడుపుతున్న చంద్రన్‌లపై ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## అతివేగం.. మృత్యుపాశం

**జాతీయ రహదారిపై బైక్‌ను ఢీకొట్టి కారు పల్టీలు**
**ఏడుగురు ఇంటర్ విద్యార్థుల దుర్మరణం – బెంగళూరు శివారులో ఘటన**
**నుజ్జునుజ్జయిన కారు నుంచి మృతదేహాలను బయటికితీస్తున్న సిబ్బంది**



**బెంగళూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆరుగురు ఇంటర్ విద్యార్థుల అత్యుత్సాహం వారితోపాటు మరొకరిని బలిగొంది. తల్లిదండ్రులకు తెలియకుండా రాత్రివేళ సరదాగా జాతీయ రహదారిపై డ్రైవ్‌కు వెళ్లిన వారు అతివేగంతో వాహనం నడుపుతూ మృత్యువాతపడ్డారు. ఆశలన్నీ వారిపైనే పెట్టుకున్న కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చారు. కర్ణాటకలోని సూలిబెలె గ్రామీణ ఠాణా పోలీసుల వివరాల ప్రకారం.. యలహంకలోని ఆర్‌వీపీయూ కళాశాల విద్యార్థి అశ్విన్ నాయర్ గురువారం రాత్రి తల్లిదండ్రులకు తెలియకుండా కారును బయటికి తీసుకొచ్చాడు. తన స్నేహితులు అర్హాన్ షరీఫ్, అయాన్ అలీ, భరత్, ఏథాన్ జార్జ్, అజిత్ బాబీలను ఎక్కించుకుని ఇటీవల ప్రారంభించిన బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ రహదారిపై వెళ్తూ హొసకోటెకు చేరుకున్నాడు. అక్కడి నుంచి మళ్లీ దేవనహళ్లి వైపు వస్తుండగా ఎం.సత్యవర గ్రామం వద్ద కారు అదుపు తప్పింది. వంద కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తూ ఎదురుగా వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఆ వేగానికి కారు డివైడర్ దాటి పల్టీలు కొట్టి అటువైపు వెళ్తున్న లారీని, మరో కారును ఢీకొట్టి ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు విద్యార్థులు (వీరంతా 16, 17 సంవత్సరాల వారే), బైక్‌పై వెళ్తున్న గగన్ అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాద తీవ్రతకు కారులోని ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకుని పగిలిపోగా, లారీ నుంచి రెండు చక్రాలు విడిపోయాయి. మృతదేహాలను బయటకు తీసేందుకు వైద్యసిబ్బంది తీవ్రంగా శ్రమించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అత్తాపూర్‌లో న్యాయవాది దారుణ హత్య



**రాజేంద్రనగర్, విశ్వం వాయిస్ న్యూస్ :** రంగారెడ్డి జిల్లా అత్తాపూర్‌లో దారుణం చోటుచేసుకుంది. న్యాయవాది ఖదీర్‌ను దుండగులు హత్య చేసి పరారయ్యారు. సులేమాన్ నగర్‌లోని తన ఆఫీసులో ఉన్న ఖదీర్‌పై దుండగులు కత్తులతో దాడి చేశారు. పలు మార్లు పొడవడంతో ఘటనాస్థలిలోనే అతడు మృతి చెందాడు. ఖదీర్ మరణించినట్లు ధ్రువీకరించుకున్న దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. కుటుంబ విభేదాల కారణంగా ఖదీర్ బావమరుదులే ఈ హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ప్రత్యేక బృందాలు నిందితుల కోసం గాలిస్తున్నాయి.

## బాలుడి ఊపిరి తీసిన ఊయల



**వెల్దుర్తి, విశ్వం వాయిస్ న్యూస్ :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం కలుగొట్ల గ్రామంలో చీరతో వేసిన ఊయల మెడకు చుట్టుకుని ఊపిరాడక బాలుడు అఫ్రోజ్ (7) ప్రాణాలు కోల్పోయాడు. గ్రామానికి చెందిన అహ్మద్, హసీనా దంపతులు కూలి పనులు చేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్నకుమారుడు అఫ్రోజ్ రెండో తరగతి చదువుకున్నాడు. బాలుడికి ఆటలమ్మ రావడంతో ఇంటి వద్దే ఉన్నాడు. తల్లిదండ్రులు గురువారం మధ్యాహ్నం కుమారుడికి భోజనం తినిపించారు. తరువాత ఇంటి వరండాలోని రేకుల షెడ్డులో చీరతో వేసిన ఊయల ఊగాడు. బాలుడి గొంతుకు చీర బిగుసుకుపోవడంతో ఊపిరాడక మృతిచెందాడు. కొద్దిసేపటి తర్వాత బయటకు వచ్చిన తల్లిదండ్రులు విగజీవిగా మారిన కుమారుడిని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు.

## చికిత్స పేరుతో మోసం..

**చిన్నారిని అమ్మేసిన వైద్యుడు**




**విశ్వం వాయిస్ న్యూస్ :** మహారాష్ట్రలోని జిల్లా కేంద్రం గోండి యాలో ఓ ప్రైవేటు ఆసుపత్రి వైద్యుడు చికిత్స పేరుతో తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి మూణ్నెల్ల చిన్నారిని మరో మహిళకు రూ.2.5లక్షలకు అమ్మేశారు. పాప పుట్టినప్పుడు అధిక బరువు ఉండటంతో తల్లిదండ్రులు గోండియాలో ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువచ్చారు. చికిత్సకు చాలా ఖర్చు అవుతుందని, నాగపూర్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయంతో వైద్యం చేస్తామని నమ్మబలికిన వైద్యుడు పాప బాధ్యత తీసుకున్నారు. ఆ తర్వాత జరిగిన 'విక్రయ' పరిణామాలతో పాప భండారా జిల్లా చెందిన మహిళ ఇంటికి చేరింది. ఈ విషయాన్ని ఓ గుర్తుతెలియని వ్యక్తి మమిళా శిశు సంక్షేమ శాఖ హెల్ప్‌లైనుకు ఫిర్యాదు చేశాడు. అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మొత్త అయిదుగురిపై కేసు నమోదు చేసి, పాపను కొన్న మహిళను అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడైన డాక్టర్ నితేష్ జాబ్‌పేయీ పరారీలో ఉండగా.. అతడి కోసం గాలిస్తున్నారు.





## శాటిలైట్లు కింద పడవా?



శాటిలైట్.. ఆకాశం నుంచి భూమికి సంబంధించిన ఫొటోలు తీస్తూ, ఇతర సమాచారమూ సేకరించి పంపిస్తుంటుంది. ఉపగ్రహాలుగానూ పిలిచే ఇలాంటివి భూమి చుట్టూ బోలెడు తిరుగుతున్నాయి. 'అలా ఆకాశంలో తిరిగే శాటిలైట్లు కింద పడిపోవా?' అనే సందేహం ఎప్పుడైనా వచ్చిందా? ఆకాశంలో ఏ ఆధారం లేకుండా శాటిలైట్లు ఎలా తిరుగుతాయో తెలుసుకుందాం. గురుత్వాకర్షణ శక్తి గురించి తెలుసు కదా.. ఏ వస్తువునైనా తనవైపు లాక్కొనేలా భూమికి ఉండే శక్తి అది. ఏ వస్తువునైనా గాల్లో వదిలేస్తే కింద పడటానికి కారణమదే. మరి, ఆకాశంలో వదిలేసే శాటిలైట్ సంగతేంటి? గురుత్వాకర్షణ కారణంగా అది భూమిపై పడిపోవాలి కదా! నిజమే, గురుత్వాకర్షణ శక్తి శాటిలైట్‌ను కూడా భూమివైపు లాగుతూనే ఉంటుంది. అయితే.. గురుత్వాకర్షణ శక్తిని, తన ప్రయాణ వేగాన్ని సమతుల్యం చేసుకుంటూ, ఆ శక్తిని అధిగమించేందుకు అవసరమైన స్పీడ్‌తో శాటిలైట్ తన కక్ష్యలో తిరుగుతుంటుంది. మరి, శాటిలైట్లు ఒకదాన్ని మరొకటి ఎందుకు ఢీకొట్టవనే సందేహం వస్తుంది కదా! నిజానికి అలా జరిగే అవకాశం ఉంది. కానీ, శాటిలైట్‌ను ప్రయోగించినప్పుడు ఒక దానికొకటి ఢీకొన కుండా నివారించేందుకు ఒక స్థిరమైన కక్ష్యలో ఉంచుతారు. అందుకని ఢీకొట్టడం వంటి ఘటనలు చాలా అరుదే. ఉపగ్రహాలు తమ కక్ష్యలో చాలాకాలమే ఉంటాయి. 50 ఏళ్లకు పైగా పని చేసినవి కూడా ఉన్నాయి. చివరికి కాలంతీరిన శాటిలైట్‌ను జాగ్రత్తగా శ్మశానవాటికగా వ్యవహరించే కక్ష్యలోకి పంపుతారు. ఆ కక్ష్యలో తక్కువ గురుత్వాకర్షణ శక్తి ఉండటం వల్ల చాలా తక్కువ వేగమైనా సరిపోతుంది. భూమికి దగ్గరగా ఉండే ఉపగ్రహాలు బలమైన గురుత్వాకర్షణ శక్తిని అధిగమించేందుకు ఎక్కువ వేగంతో తిరుగుతుండాలి. చాలాదూరంలో ఉండే ఉపగ్రహాలపై గురుత్వాకర్షణ శక్తి ప్రభావం తక్కువగా ఉండటం వల్ల నెమ్మదిగా కదిలినా సరిపోతుందన్నమాట!

## గాలిలో ఏముంటుంది?

ఫ్రెండ్స్... మీరు ఎప్పుడైనా గాలిని చూశారా? ఎవరైనా చూస్తారా దాన్ని? అనే కదా మీరనుకుంటుంది. మరి, మన చుట్టూ ప్రతిచోటా గాలి ఉంటుంది కదా! ప్రతి ఖాళీలోనూ ఉంటుంది. మనం శ్వాస తీసుకున్న ప్రతిసారీ ఊపిరితిత్తులు గాలితోనే నిండిపోతాయి. అంటే మన చుట్టూ, మన లోపల గాలి ఉన్నా కనిపించడం లేదన్నమాట. గాలిని కంటితో చూడకున్నా, రుచి చూడకున్నా, అది ఉన్నట్లయితే తెలుస్తుంటుంది కదూ! మరి, గాలిలో ఏముంటుందో తెలుసుకుందామా! గాలి ఒక పదార్థం. శాస్త్రవేత్తలు కూడా పదార్థమనే అర్థంలో మ్యాటర్ అని వ్యవహరిస్తారు. పదార్థం అంటే ఘనరూపం కావచ్చు, ద్రవరూపంలోనూ ఉండొచ్చు. ఇక్కడ పదార్థంగా పిలిచే గాలి వాయు రూపంలో ఉంటుంది. ఇంతకీ గాలి ఎలా ఏర్పడుతుందంటే.. కొన్ని రకాల వాయువులతో కలిసి ఏర్పడుతుంది. అందులో నైట్రోజన్, ఆక్సిజన్ ముఖ్యమైనవి. గాలిలో 99శాతం ఇవే ఉంటాయి. 78శాతం నైట్రోజన్, 21శాతం ఆక్సిజన్ నిష్పత్తిలో ఉంటాయి. మిగతా ఒక శాతం అరుదైన వాయువులుగా పిలిచే ఆర్గాన్, నియాన్, హీలియం, క్రిప్టన్, జెనాన్ వంటి వాటితో నిండుతుంది. స్వల్ప పరిమాణంలో కార్బన్‌డయాక్సైడ్ కూడా ఉంటుంది.



దీన్ని ప్రాణమున్న జీవులు చేరుస్తాయన్నమాట. గాలితో కూడిన మహాతలం భూమి ఉపరితలం పైనుంచి కొన్ని మైళ్ల పైదాకా విస్తరించి ఉంటుంది. ఎందుకంటే, గాలిని గురుత్వాకర్షణ శక్తి లాగుతుంటుంది. లేదా భూమి వైపుగా పట్టి ఉంచుతుంది. గాలికీ బరువు ఉంటుంది. అది పీడనాన్ని కలుగజేస్తుంది. మన శరీరం మొత్తాన్ని గాలి అన్నివైపుల నుంచీ పీడనానికి గురిచేస్తుంది. ఏదైనా పర్వతం పైకి ఎక్కినప్పుడు, విమానంలో వెళ్లినప్పుడు, అలా పైకి వెళ్లినకొద్దీ తక్కువ గాలి ఉంటుంది. అందుకనే, పీడనమూ తగ్గుతుంది. దాదాపు వంద కిలోమీటర్ల పైన పీడనమే ఉండదు తెలుసా!

# విశ్వం వాయిస్

అవినీతిపై - అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం, 15 ఫిబ్రవరి 2026

4

www.viswamvoice.com


### వృద్ధురాలి మెడలో పుస్తెల త్రాడును

# దొంగలించిన వ్యక్తుల అరెస్ట్

## వివరాలను వెల్లడించిన ఈస్ట్ జోన్ డీఎస్పీ బి.విద్య

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వ్యసనాలకు అలవాటు పడి, సులువుగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో ఫిబ్రవరి 10 వ తేదీ మంగళవారం రాత్రి వృద్ధురాలి మెడలో నుండి బంగారు పుస్తెల త్రాడును దొంగలించిన నిందితులను శనివారం అరెస్ట్ చేసినట్లు ఈస్ట్ జోన్ ఎస్.డి.పి.వో బి.విద్య శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆమె తెలిపిన వివరాల మేరకు తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో వృద్ధురాలి మెడలో బంగారు పుస్తెల త్రాడును దొంగలించారని రాయవరం పోలీస్ స్టేషన్ లో అందిన పిర్యాదు మేరకు, ఎస్సై సురేష్ బాబు కేసు నమోదు చేయగా, మండపేట రూరల్ సిఐ పి దొర రాజు ఆధ్వర్యంలో ఎస్సై సురేష్ బాబు, మండపేట రూరల్ ఎస్సై కిషోర్ కుమార్ లు రెండు బృందాలుగా దర్యాప్తు చేపట్టి శనివారం నిందితులను అదుపులోకి తీసుకున్నట్టు తెలుపుతూ వివరాలను డిఎస్పీ విద్య వెల్లడించారు. స్థానికంగా వై.ఎస్.ఆర్ విగ్రహం వెనుక గల వీధిలో కిరాణా దుకాణం నిర్వహించే వృద్ధులు పులగం భామిరెడ్డి, అతని భార్య పులగం లక్ష్మి లు రాత్రి ఫిబ్రవరి వరి 10 మంగళవారం రాత్రి 9:40 సమయంలో తభ దుకాణం మూసి వెసి సమీమంలోని ఇంటికి బయలుదేరగా, అదే సమయంలో రాయవరం గ్రామంలో వృద్ధుల ఇంటి సమీపంలోనే నివాసం ఉంటున్న వంకా మణికంఠ అలియాస్ బూరయ్య, కటారి రాజు అతని ఇద్దరు స్నేహితులతో పాటు రాజుకు బందువు అయిన దండంగి వీర వెంకట




సత్యనారాయణ అలియాస్ డి.వి లు చెడు అలవాట్లకు బానిసలుగా మారి, సులువుగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో ముందుగానే పధకం రచించారని, రాత్రి సమయంలో దుకాణం ముగించుకుని ఇంటికి చేరే వృద్ధురాలు పులగం లక్ష్మి మెడలో ధరించిన బంగారు త్రాడును దొంగాలించాలి అనుకుని, అనుకున్నదే తడవుగా పధకం అమలు చేస్తూ వంకా మణికంత కు పరిచయస్తుడైన, పలు కేసులలో నిందితుడైన, రాజమండ్రి కి చెందిన లక్కోజు విశ్వనాథ సంతోష్ సాయి కుమార్ కు విషయం చెప్పగా, మరొక వ్యక్తి అయిన దారపు దుర్గా ప్రసాద్ ని మంగళవారం రాయవరం తీసుకు వచ్చారని, దుర్గా ప్రసాద్ కి ఏ విధం గా నేరం చేయాలి అని నిందితులు వివరించగా వారి పధకం ప్రకారం దుర్గాప్రసాద్ ఫిబ్రవరి 10 మంగళవారం రాత్రి 09.40 నిముషాలకు దుకాణం ముగించుకుని ఇంటికి వెళుతున్న వృద్ధురాలి మెడలో నుండి రెండు పేటల బంగారు త్రాడును లాగే ప్రయత్నం చేయగా ఆమె ప్రతిఘటించడంతో త్రాడు ముక్కలై కొంత భాగం వృద్ధురాలి వద్దే ఉండగా మిగిలిన భాగమైన బంగారు త్రాడు ముక్కతో పాటు , త్రాడు కు ఉన్న రూపు, ఒక సూత్రం ని కటారి రాజుకు ఇవ్వగా అతడు ఆ బంగారు ముక్కను స్థానికంగా వున్న ముగ్గురు నిందితులతో కలిసి ఒక చైనుగా టాక పెట్టించి, ఆ గొలుసు ను, నియోజకవర్గ కేంద్రమైన అనపర్తి లో దండంగి వీర వెంకట సత్యనారాయణ పేరు మీద ముత్తూట్ ఫైనాన్సు లో తాకట్టు పెట్టి రూ. 3.30 లక్షలు తీసుకుని ఆ మొత్తాన్ని నిందితులైన 5 గురు వాటాలు గా పంచుకున్నారన్నారు. కాగా మిగలిన రూపు, ఒక సూత్రం ని అమ్మి డబ్బులు పంచుకొనే ప్రయత్నం లో నిందితులు శనివారం రాయవరం రాగా వెదురుపాక రోడ్ లో ఆంజనేయస్వామి గుడి వద్ద నున్న వంతెన వద్ద నలుగురు ముద్దాయిలను పట్టుకుని వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి నేరం చేయడంలో ఉపయోగించిన 2 మోటార్ సైకిల్ లను మణికంఠ, సాయి ల వద్ద నుండి, వారి వద్దే ఉన్న బంగారు రూపు, సూత్రం లను కటారి రాజు వద్ద నుండి స్వాదీనం చేసుకోవడంతో పాటు, అనపర్తి ముత్తూట్ ఫైనాన్సు లో డి.వి తాకట్టు పెట్టిన బంగారు చైను ని రికవరీ చేసారని వృద్ధురాలి వద్ద నుండి నిందితులు దొంగలించిన మొత్తం ప్రాపర్టీ ని (42 గ్రాములు బంగారు వస్తువులు ) స్వాధీన పరుచుకున్నట్లు వివరాలను వెల్లడించారు. కాగా నేరం జరిగిన మూడు రోజుల వ్యవధిలోనే కేసును పరిష్కరించి నిందితులను అదుపులోకి తీసుకున్న ఈస్ట్ జోన్ రాజమహేంద్రవరం ఎస్.డి.పి.వో విద్య, మండపేట రూరల్ సిఐ పి దొర రాజు, రాయవరం ఎస్సై సురేష్ బాబు, రాయవరం పోలీస్ సిబ్బంది ని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.

**మండలంలో శాంతి భద్రతలకు నిరంతర రక్షణ**

మండల కేంద్రమైన రాయవరంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్సై సురేష్ బాబు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ కు మండలంలోని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నేరాల నియంత్రణలోనే కాక, నేరం జరిగిన ఆనతి కాలంలోనే నిందితులను అదుపులోకి తీసుకుని సత్వరమే బాధితులకు అండగా నిలబడుతున్నారని, ఎస్సై సురేష్ బాబు చొరవతో మండలంలో నేరాల తీవ్రత గతంలో ఎన్నడూ లేనంతగా తగ్గిందని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో సహనంతో సమాదానం చెబుతారని సురేష్ బాబు నైపుణ్యం పై సంఘటన అనంతరం వృద్ధురాలి కుటుంబ సభ్యులతో పాటు, మండలం లోని పలువురు ప్రశంసలు కురిపించారు.

# ఇల్లు చేతికొచ్చాకే వాయిదా

**అన్విత10 /90 స్కీమ్‌తో సొంతింటి కల ఇక సులభం - కొత్త ప్రాజెక్టులతో భారీ విస్తరణ దిశగా శ్రీకారం**

**భారత్‌లో అగ్రశ్రేణి కంపెనీల్లో ఒకటిగా సంస్థ ఉన్నతి - అన్విత గ్రూప్ చైర్మన్ బొప్పన అచ్యుత రావు, సంస్థ బ్రాండ్ అంబాసిడర్ నందమూరి బాలకృష్ణ**



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ రియల్టీ సంస్థ అన్విత గ్రూప్ తాజాగా 10/90 స్కీమ్ ప్రకటించింది. ఫ్లాట్ ధరలో ముందస్తుగా 10 శాతం చెల్లిస్తే, ఇల్లు చేతికి వచ్చాకే కస్టమర్‌కు ఈఎంఐ ప్రారంభం అవుతుందని అన్విత గ్రూప్ చైర్మన్ బొప్పన అచ్యుత రావు , సంస్థ బ్రాండ్ అంబాసిడర్ నందమూరి బాలకృష్ణ సంయుక్తంగా తెలిపారు. కంపెనీ బ్రాండ్ అంబాసిడర్, పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా శనివారం స్కీమ్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా బొప్పన మీడియాతో మాట్లాడుతూ . 'చాలా మంది కస్టమర్లకు ఇతర లోన్స్ ఉంటాయి. దీంతో ఇల్లు చేతికి రాక పూర్వమే గృహ రుణం వాయిదా చెల్లించవలసి రావటం అదనపు భారం అవుతుంది. ఈ క్రమంలోనే నిర్మాణం పూర్తి చేసి కొనుగోలు దారులకు గృహం అందించే వరకు ఆ భారాన్ని కంపెనీ తీసుకుంటుంది. ఈ సౌలభ్యంతో ఎక్కువ మంది ఇల్లు తీసుకునేందుకు ముందుకు వస్తారు' అని తెలిపారు. "కస్టమర్ పెట్టిన ప్రతి రూపాయికీ విలువ చేకూర్చడం, అంతర్జాతీయ ప్రాజెక్టుల అనుభవం, అందుబాటు ధర, ప్లాటినమ్ రేటింగ్ స్టాండర్డ్స్.. ఈ ప్రత్యేకతలన్నీ అన్విత ప్రతిష్టను పెంచుతున్నాయి" అని బాలకృష్ణ అన్నారు. పలువురు కస్టమర్లకు ఈ సందర్భంగా నందమూరి నూతన గృహాల తాళాలను అందజేశారు.

**భారీ విస్తరణ దిశగా..**

అన్విత ఖాతాలో ప్రస్తుతం 1 కోటి చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రాజెక్టులు నిర్మాణంలో ఉండగా, వీటి కింద 4,200 యూనిట్లు రానున్నాయి. వివిధ అనుమతుల దశల్లో 2 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రాజెక్టులు ఉన్నాయి. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో మూడు, వైజాగ్, విజయవాడలో ఒక్కో ప్రాజెక్ట్ ఏర్పాటు కానుంది. ఈ అయిదు ప్రాజెక్టులకుగాను 11,000 యూనిట్లు కొలువుదీరనున్నాయి. 2029 నాటికి వీటిని కస్టమర్లకు అప్పగించాలని కంపెనీ కృతనిశ్చయంతో ఉంది. ఫ్లోర్ ప్లానింగ్, క్లబ్ హౌజ్, ఆంబియెన్స్, అమెనిటీస్ వంటి అంశాల్లో వినియోగదార్ల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో ఈ ప్రాజెక్టులకు రూపకల్పన చేశామని అచ్యుత రావు తెలిపారు.

**దేశంలో తొలిసారిగా స్కై వాక్..**

హైదరాబాద్ సమీపంలోని కొల్లూరు వద్ద అన్విత 'హై--9' ప్రాజెక్టు నిర్మితం అవుతోంది . 9 టవర్లలో 31 అంతస్తుల్లో 2,200 ఫ్లాట్స్ రూపుదిద్దుకోనున్నాయి. దేశంలో తొలిసారిగా అన్ని టవర్లను కలుపుతూ 1.6 కిలోమీటర్ల స్కైవాక్ ఏర్పాటు చేయటం అన్విత ప్రత్యేకత. కొల్లూరు వద్ద మరో ప్రాజెక్టు 'ఇవానా' తొలి దశ గడువు కంటే ఏడాది ముందే పూర్తి అయింది. రెండు టవర్లలో 450 యూనిట్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 1,400 యూనిట్లు నిర్మాణంలో ఉన్నాయి. పోడియం లెవెల్‌లో ఫ్లాట్స్ నిర్మాణం చేపట్టకపోవడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. గ్రీనరీకి పెద్ద పీట వేశారు. 3 ఎకరాల్లో సెంట్రల్ పార్క్ కొలువుదీరుతోంది.

**మేడ్చల్ వద్ద పార్క్ సైడ్**

ఇక మేడ్చల్‌కు సమీపంలో అన్విత 'పార్క్ సైడ్' ప్రాజెక్ట్ 50 ఎకరాల్లో వస్తోంది. 15 క్లస్టర్స్‌గా 270 విల్లాలు ఏర్పాటు అవుతాయి. పార్కుతో ప్రతి విల్లాను అనుసంధానం చేస్తారు.

**విదేశీ గడ్డపై సైతం..**

తెలుగు నేలపై విజయవంతంగా ప్రాజెక్టులను చేపట్టిన అన్విత గ్రూప్ విదేశీ గడ్డపైనా జెండా ఎగురవేయాలని కృతనిశ్చయంతో ఉంది. యూఎస్‌లోని డల్లాస్ లో 17 ఎకరాల్లో గృహ సముదాయానికి కంపెనీ శ్రీకారం చుట్టింది. అలాగే అక్కడ అంతర్జాతీయ కార్పొరేట్ కార్యాలయం సైతం ఏర్పాటు చేస్తోంది. 500 ఎకరాల విస్తీర్ణంలో 1,700 విల్లాలతో కూడిన భారీ ప్రాజెక్టు సైతం రానుందని అచ్యుత రావు వెల్లడించారు. ఈ ఏడాదే దుబాయిలో రియల్టీ ప్రాజెక్టును లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు.

**వేలల్లో ఉపాధి..**

అన్విత గ్రూప్‌నకు ఇప్పటికే 1,800 మంది కస్టమర్లు ఉన్నారు. దుబాయిలో పలు భారీ ప్రాజెక్టుల్లో కంపెనీ పాలుపంచుకుంది. ప్రస్తుతం కంపెనీలో ప్రత్యక్షంగా 300 మంది ఉద్యోగులు ఉన్నారు. పరోక్షంగా 6,000 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. మూడేళ్లలో సిబ్బంది సంఖ్య 1,000కి చేరుతుందని అచ్యుత రావు వెల్లడించారు. ఆ సమయానికి 15,000 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. భారత్‌లో అతిపెద్ద రియల్టీ కంపెనీల్లో ఒకటిగా అనతి కాలంలోనే సుస్థిర స్థానం సంపాదిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్స్ నాగభూషణం బొప్పన, శ్రీకాంత్, విజయ్ రాజ్, సెల్ కాన్ గురుస్వామి నాయుడు, మురళి, పవన్, సంతోష్ పాల్గొన్నారు.

### సమస్యల వలయంలో

# ఇందుకూరుపేట పంచాయతీ

## మరొక సారి ఓట్లు అడగడానికి వెళ్లే ముందు గ్రామంలో సమస్యలు లేకుండా చూడాలి అంటూ గ్రామస్థుల అభ్యర్ధన



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేవీపట్నం మండలంలో మేజర్ పంచాయతీ లలో ఇందుకూరుపేట ఒకటి. దాంతో పాటుగా పోలవరం ప్రాజెక్ట్ కారణంగా దేవీపట్నం గ్రామం ముంపుకు గురి కావడంతో మండల పరిపాలన మొత్తం ఇందుకూరుపేట కేంద్రం గానే జరుగుతుంది. రాజకీయ ముఖ్య పార్టీలతో పాటు అధికార యంత్రాంగం మొత్తం ఇందుకూరుపేట నుండే పరిపాలన సాగించినప్పటికీ పంచాయతీ అభివృద్ధి విషయంలో వెనుకంజలో ఉందని ప్రజలు సామాజిక మాద్యమాల ద్వారా వారి ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు.

1.ఇందుకూరుపేటలో కొన్ని కొన్ని చోట్ల కరెంట్ స్థంబాలు లేవు ఒకవేళ వున్న దూరం దూరంగా వున్నాయి మా వీధిలో స్తంభం వేయమని రెండు సంవత్సరాలుగా చెప్తూనే ఉన్నాము ఆయన వింటూనే ఉన్నాడు పని మాత్రం శూన్యం ఇదే తరహాలో పనిచేస్తే జనానికి కష్టంగా ఉంటుంది. ఇప్పటికైనా ఇందుకూరుపేట ప్రెసిడెంట్‌కి ఊళ్లో కొన్నిచోట్ల చీకటిగా ఉంటుంది ఒకసారి ప్రెసిడెంట్ ఆయన పదవి దిగిపోయే ముందు ఒకసారి గమనించి మళ్లీ రెండోసారి ఓట్లు అడగడానికి వెళ్ళినప్పుడు గ్రామంలో ఏ వీధిలోఎక్కడ చీకటి లేకుండా చూడాలని ప్రెసిడెంట్‌కి తెలియజేస్తున్నాను:

**రాజా రాంబాబు గ్రామస్థుడు.**

2.ముఖ్యంగా ఇందుకూరుపేట పిహెచ్సికి వెళ్లే దారి మధ్యన ఒక స్తంభానికి వీధిలైటు వెలగడం లేదు. రాత్రి సమయంలో చాలా చీకటిగా ఉంటుంది.. ఆసుపత్రి రాత్రి సమయంలో వెళ్లే వారికి చాలా ఇబ్బందిగా ఉంటుంది:

**కొత్తపల్లి రాంబాబు ఇందుకూరుపేట గ్రామస్థుడు**

3.ఇందుకూరుపేట లో కోతుల బెడద ఎక్కువ ఉంది..పంచాయతీ అధికారులు, సర్పంచ్ ఈ విషయం మీదం కొంచెం దృష్టి పెట్టండి :

**చిట్టిబాబు గ్రామస్థుడు**

### మహా శివరాత్రి ఉత్సవాలకు

# ఐటీడిఏలో కంట్రోల్ రూం ఏర్పాటు

## జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంప గ్రామంలో ఈనెల 15వ తేదీ నుండి 19 తేదీ వరకు జరుగు మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించుటకు రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భముగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు నుండి 19వ తారీకు వరకు రంపచోడవరం రంప గ్రామంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ఐదు రోజులపాటు జరుగు మహాశివరాత్రి ఉత్సవాలకు రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ పాయాజ్ భాష సెల్ నెంబర్ 9491242143, ఎస్.కె యూనస్ భాష ఫోన్ నెంబర్ 6271974387, ఎస్.కె హిమఖాదర్ సెల్ నెంబర్ 7309212288, బి వి వి.నాగభూషణం సెల్ నెంబర్ 9441475034, జెవివి సత్యనారాయణ సెల్ నెంబర్ 9490000029, కే. అప్పలరాజు సెల్ నెంబర్ 7382538998, శ్రీమతి సిహెచ్ నీరజ కుమారి సెల్ నెంబర్ 8247068003, శ్రీ పండు దొర సెల్ నెంబర్ 9441058467, శివ నాగు సెల్ నెంబర్ 8500800833 మొత్తం 9 మందికి రంప, గురమంద, పూతి గుంట,జడ్డంగి,దేవి పట్నం మహాశివరాత్రి ఉత్సవాలకు సంబదించిన కంట్రోల్ రూమ్ కు ఏర్పాటుచేసిన సెల్ నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

### వేద మంత్రాలతో పోలీస్ స్టేషన్ నుండి


# రంప శివాలయానికి చేరిన పంచ లోహ విగ్రహాలు

## తహసీల్దార్ బాలాజీ

**రంపచోడవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మహాశివరాత్రి ఉత్సవానికి పంచలోహ విగ్రహాలు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి వేదమంత్రాలతో ప్రతిష్టాత్మకమైన భద్రతతో రంప శివాలయానికి డప్పు వాయిద్యాలతో కాలినడకతో పల్లకి భుజాలపై ఊరేగింపుగా తీసుకొని వెళ్లడం జరిగిందని రంపచోడవరం తాసిల్దార్ పి.బాలాజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం తాసిల్దార్ పి బాలాజీ మాట్లాడుతూ ఆదివారం మహా శివరాత్రి ఉత్సవాలకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని రామాలయం నుండి పంచలోహ విగ్రహాలు మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో హరిబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ పిఎస్ నాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, పురోహితులు ప్రసన్నకుమార్, హిందూ పరిషత్ సభ్యులు, రంప శివాలయానికి సంబంధించిన కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పంచలోహ విగ్రహాలు వేదమంత్రాలతో, డప్పు వాయిద్యాలతో, భక్తి గేయాలతో పంచలోహ విగ్రహాలు రంప శివాలయానికి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆదివారం రోజు మహాశివరాత్రి ఉత్సవాలలో ప్రతి భక్తుడు శివాలయాన్ని దర్శించుకొని ఆ పరమశివుని ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. ఈ మహాశివరాత్రి ఉత్సవాలు ఈనెల 15వ తారీకు నుండి 19వ తారీఖు వరకు మహాశివరాత్రి ఉత్సవాలు పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు . విగ్రహాల ఊరేగింపులో సీతంశెట్టి రత్తి రెడ్డి, నల్లమిల్లి రామారెడ్డి, గుడ్ల శ్రీనివాసరావు, సర్పంచ్ చెదల శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి కామరాజు, ఆర్ ఐ సిహెచ్ నిర్మల కుమారి, వీఆర్వో చిన్న రాజు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సంగమేశ్వర స్వామికి జాటా జూటంతో అలంకరణ



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మండలం ఏడిద గ్రామంలో దక్షిణ కాశీగా పిలవబడే సంగమేశ్వర ఆలయంలో వేంచేసి ఉన్న సంగమేశ్వరస్వామి వారికీ భక్తుల సహకారాలతో మండపేట ప్రముఖ శిల్పి వాసా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచలోహలతో జాటా జుట్టాన్ని తయారు చేయడం జరిగింది.దీనిని రూపుదిద్దించడానికి 20 రోజులు పాటు కటోర దీక్ష చేపట్టి భక్తి శ్రద్దలతో తయారు చేసినట్టు దీని ఎత్తు 2.6 అంగుళాలు వెడల్పు 18 అంగుళాలుగా శిల్పి తెలిపారు. దీనిని శివరాత్రి పర్వదినాన సంగమేశ్వర స్వామి వారికి అలంకరించడం జరుగుతుందని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.





నియోజకవర్గంలోని నాలుగు మండలాల అభివృద్ధి పనుల పురోగతిపై

# ఎమ్మెల్యే బండారు సమీక్ష సమావేశం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** నియోజకవర్గంలో పనులు పురోగతిపై సమీక్ష వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై అధికారులతో విస్తృత సమీక్ష సమావేశం నియోజకవర్గంలోని నాలుగు మండలాల అభివృద్ధి పనుల పురోగతిపై వాడపాలెంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంబంధిత నాలుగు మండలాల ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఏపీఓలు మరియు ఇంజినీరింగ్ సిబ్బంది హాజరయ్యారు. సమావేశంలో ప్రస్తుతం నియోజకవర్గంలో కొనసాగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాలు, గ్రామీణ తార్ రోడ్లు, హెల్త్ క్లినిక్ భవనాలు, పంచాయతీ, నీటి సరఫరా పథకాల పనులపై విస్తృతంగా చర్చించారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతకు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. అలాగే త్వరలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో ప్రణాళికలు రూపొందించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు నేరుగా ఉపయోగపడే పనులను ముందుగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి మండలంలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ పారదర్శకంగా పనులు నిర్వహించాలని, అధికారుల మధ్య సమన్వయం ఉండాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు.

# మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** బడ్జెట్లో మూలధన వ్యయానికి పెద్దపీట. 2026-27 రివైజ్డ్ అంచనాల్లో రూ.39,497..56 కోట్లుగా ఉన్న వ్యయాన్ని 2026-27 అంచనాల్లో రూ.14,417.82 కోట్లు అదనంగా కేటాయించి బడ్జెట్ పంచనాలను రూ.53,915.38 కోట్లకి పెంచింది.. గత వైసిపి ప్రభుత్వం మూలధన వ్యయాన్ని నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పన లక్ష్యంగా భారీ కేటాయింపుల ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు అందించేలా బడ్జెట్ రూపకల్పన చేసింది.

**రాష్ట్ర జీవనాడి పోలవరం:** రూ.6,105 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి: రూ.500 కోట్లు. పాఠశాల విద్యకు రూ. 32,308 కోట్లు, వైద్య ఆరోగ్య శాఖకు రూ.19,306 కోట్లు. బీసీ సంఘాల కోసం రూ. 23,650 కోట్లు. జల వనరుల శాఖకు రూ. 18,223 కోట్లు. పంచాయతీ రాజ్ కు రూ.22,941 కోట్లు, మున్సిపల్ శాఖకు రూ.14,538 కోట్లు.

**కేటాయించడం హర్షణీయం**

ఏపీ బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లతో హార్టికల్చర్ క్లస్టర్లు ఏర్పాటు. ఆర్థిక జోన్లు ఏర్పాటు. పర్యావరణం, అటవీ, విజ్ఞాన శాస్త్రంకు రూ. 714 కోట్లు, పట్టాణాభివృద్ధి శాఖకు రూ.14,539 కోట్లు. 9 జిల్లాలతో అమరావతి ఆర్థిక ప్రాంతం. విశాఖ ఆర్థిక ప్రాంతం పరిధిలోకి 10 జిల్లాలు. విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ. 28 వేల కోట్లు, రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కి రూ. 30 వేల కోట్లు. వీబిజ్ రామ్ జీ పథకానికి రూ. 8,365 కోట్లు, ఎన్టీఆర్ వైద్యసేవకి రూ. 4 వేల కోట్లు. హౌసింగ్ రూ. 5,451 కోట్లు, జల జీవన్ మిషన్ రూ.4 వేల కోట్లు. ఎన్టీఆర్ భరోసా ( పెన్షన్స్) రూ.27,719 కోట్లు. దీపం పథకానికి రూ. 2,60 కోట్లు. స్త్రీ శక్తి పథకానికి రూ.1,420 కోట్లు, రోడ్లు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల అభివృద్ధికి రూ. 13,546 కోట్లు, ఎంఎస్ఎంఈకి రూ.3,161 కోట్లు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖకు రూ. 1,283 కోట్లు, పోలీస్ శాఖకు 3 వేల కొత్త వాహనాలు, కొత్త ఏపీ పోలీస్ అకాడమీ ఏర్పాటు కోసం 94 ఎకరాలు. ఐటీ శాఖకు రూ. 536 కోట్లు, హోం శాఖకు రూ. 9,165 కోట్లు కేటాయింపు కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అర్థం పడుతుంది. గత ప్రభుత్వం రూ.9 లక్షల 74 వేల కోట్లు అప్పు మిగిల్చిందని కూటమి నాయకులు తెలియజేశారు.

## మందేశ్వర స్వామి, వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవములు



శనిత్రయోదశి తైలాభిషేకములు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనిత్రయోదశి పర్వదినం సందర్భంగా శ్రీ స్వామి వారికి తైలాభిషేకములు మరియు ఇతర పూజల ద్వారా ఆదాయ వివరములు ముఖ మండపం 334 × 700/- = 2,33,800/-ఆలయం వెనుక అభిషేక షెడ్డులలో 1059×250/- = 2,64,750/-స్వయం హోమం 3ఐ 800/- = 2400/- తైలాభిషేక దర్శనం 292 80/- = 23,360/- పి వో యాస్ ద్వారా (ఫోన్ పే, గూగుల్ పే) = 71,960/-మొత్తం

**రూ.5,96,270/- అన్నప్రసాదం విరాళాలు**

రూ.60,852/-పరోక్ష పూజలు ద్వారా రూ. 4,76,300/-మొత్తం రూ . 11,33,422/- ఆదాయం వచ్చినది కళ్యాణ మహోత్సవములలో భాగంగా శనివారం శని త్రయోదశి పర్వదినం అమావాస్య ముందు వచ్చుచున్నది. అదేవిధంగా ది.15-02-2026 ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ పర్వదినములలో యావన్మంది భక్తులు శ్రీ స్వామి వారికి తైలాభిషేకములు నిర్వహించుకొని శ్రీ స్వామి వార్లను,అమ్మవార్లను తరించి, తీర్థ ప్రసాదములు స్వీకరించవలసినదిగా కోరడమైనదని ఈ కార్యక్రమూలన్నియూ జయప్రదం చేయవలసినదిగా కోరడమైనదని దారపురెడ్డి సురేష్ బాబు సహాయం కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

## న్యాయ శాఖకు రూ. 1352 కోట్లు బడ్జెట్ కేటాయింపు

**సుపరిపాలన అందించడంలో న్యాయశాఖ పాత్ర కీలకం**
**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న న్యాయశాఖకు న్యాయ పాలన కోసం బడ్జెట్ లో రూ. 1352.49కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. న్యాయ శాఖకు సంబంధించి గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో రూ. 1222.03 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్ లో అదనంగా రూ. 130.46 కోట్లు కేటాయించి మొత్తం రూ. 1352.49 కోట్లతో బడ్జెట్ ప్రకటించడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. హైకోర్టు భవన పనుల నిమిత్తం రూ. 30 కోట్లు, న్యాయవాదుల సంక్షేమ సంఘాల కోసం రూ. 32 కోట్లు, బాధితుల పరిహార పథకం కోసం రూ. 2 కోట్లు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కోర్టు భవనాల నిర్మాణాలు, ఇతర మౌళిక వసతుల కల్పన కోసం రూ. 180.50 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ పటిష్టతకు, న్యాయవాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో 27 కోర్టు హాల్లు, 15 నివాస గృహ సముదాయాల నిర్మాణానికి రూ 216.27 కోట్ల పరిపాలన అనుమతులను ఇవ్వడంతో పాటు న్యాయవాదుల సంక్షేమం కోసం మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ. 46 కోట్ల మొత్తాన్ని 1150 మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు అందించడం జరిగిందన్నారు. న్యాయమూర్తుల సామర్థ్యాన్ని పెంపొందిచేందుకు జ్యూడిషల్ అకాడమీ ద్వారా 19 శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి 3998 మంది న్యాయ మూర్తులకు శిక్షణ ఇచ్చినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.

అంతర్జాతీయంగా సత్తా చాటిన

## కిక్ బాక్సర్ నిహారిక

**రెండు గోల్డ్ మెడల్స్, ఒక రజత పథకం సాధించడం పట్ల అభినందించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**





**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** న్యూఢిల్లీలోని కేడి జాదవ్ స్టేడియంలో ఈనెల నాలుగు నుంచి 8వ తేదీ వరకు జరిగిన ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్ 2026 పోటీలలో కారుమూరి లేక నిహారిక సత్తా చాటింది. వివిధ విభాగాల్లో రెండు బంగారు ఒక రజత పథకాన్ని సాధించి అంతర్జాతీయంగా రామచంద్రపురం ప్రతిష్టను రెపరెపలాడించింది. తాను గెలుచుకున్న పతకాలతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యశీ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. టర్కీ, ఇరాక్, ఉజబేకిస్థాన్, కజిగిస్తాన్, పాలస్తీనా, నేపాల్ వంటి ఎనిమిది దేశాలతో పాటు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 1200 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఐదు రోజులపాటు హోరాహోరీగా వివిధ భాగాలలో సాగిన ఈ పోటీల్లో రామచంద్రపురం కు చెందిన కారుమూరి లేక నిహారిక కిక్ లైట్ ఫైట్ లైట్ కాంటాక్ట్ ఫైట్ విభాగంలో రెండు బంగారు పథకాలు గెలుచుకుంది. అలాగే క్రియేటివ్ ఫామ్ వెపన్ విభాగంలో రజత పథకాన్ని సాధించింది. పోటీలలో పథకాలు గెలుచుకున్న విజేతలకు కేడి జాదవ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన వేడుకల్లో ఇండియా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ సంతోష్ అగర్వాల్ చేతులమీదుగా పథకాలను అందుకుంది. ఈ కార్యక్రమంలో నిహారిక తనకు ఎంతగానో ప్రోత్సహించిన సత్యం ఫౌండేషన్ జెండాను ఆవిష్కరించింది. ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్ లో నిహారిక రెండు బంగారు ఒక రజక పథకం సాధించడం అభినందనీయమని సత్యం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అభినందించారు. నిహారిక శిక్షణ ఇచ్చి పథకాలు సాధించడంలో కృషిచేసిన మాస్టర్ బికే రత్నం, సీనియర్ కోచ్ అంజనీ కుమార్,ఎస్ వెంకటేష్‌కు అభినందనలు తెలియజేశారు.

**సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నిహారిక**

తనకు ఆర్థికంగా ప్రోత్సహించి పలు బంగారు పతకాలు సాధనకు ప్రోత్సహిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం కు కారుమూరి నిహారిక, ఆమె తల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అందిస్తున్న ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని పత కాలు సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

నిధులు కేటాయింపుపై

## హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ




**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ?22,942 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించినందుకు పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పంచాయతీ వ్యవస్థ బలోపేతం, గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి కీలక రంగాలకు ఈ బడ్జెట్ ఎంతో తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్య లక్ష్య సాధనకు ఈ నిధులు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటానికి, యువతకు ఉపాధి అవకాశాలు పెరగటానికి, మహిళా సంఘాలకు ఆర్థిక బలపాటు కలగటానికి ఈ కేటాయింపు దోహదం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధి పట్ల చూపుతున్న కట్టుబాటు అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పి.గన్నవరం నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ఈ బడ్జెట్ ద్వారా మరింత వేగం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్‌కి, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామీణాభివృద్ధి పట్ల వారు చూపిస్తున్న దృఢ సంకల్పం రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

పలివెల శ్రీ ఉమా కోప్పేటేశ్వర స్వామి ఆలయంను

## సందర్శించిన కోనసీమ జిల్లా ఎస్పీ



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యస్ పి రాహుల్ మీనా పలివెల శ్రీ ఉమా కోప్పేటేశ్వర స్వామి ఆలయం ను సందర్శించి మహా శివ రాత్రి సందర్బంగా టెంపుల్ లో భక్తులకు అసౌకర్యం కలగకుండా బారికేడింగ్, పార్కింగ్ ప్లేస్, ఏ టైమ్ లో భక్తులు ఎక్కువు గా ఉంటుంది వివరాలు సేకరించి దానికి ఏ విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారికీ, పోలీస్ వారికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో రావులపాలెం రూరల్ సి ఐ సిహెచ్ విద్యా సాగర్ కొత్తపేట యాస్ ఐ జి. సురేంద్ర, టెంపుల్ ఈ వో కామేశ్వరరావు, చైర్మన్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కువైట్‌లో ఉన్న మృతుడి తల్లి ఇండియాకు వచ్చేలా ఏర్పాట్లు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం మండలం, గోపాలపురం గ్రామానికి చెందిన కొండేటి రాజేష్ 11-02-2026 రాత్రి గుండెపోటుతో దురదృష్టవశాత్తు మరణించారు. ఆయన తల్లి కొండేటి విజయకుమారి కువైట్ దేశానికి గత రెండు నెలల క్రితం పని నిమిత్తం వెళ్లారు. ఆమె కుమారుడు మరణ వార్త వినగానే ఇండియాకు రావాలని ప్రయత్నించిన అక్కడి పరిస్థితుల వలన అనుకూలించకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుని కలిసి విషయం తెలియచేయగా ఆయన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌కు విషయాన్ని తెలియజేయగా కెసిఎం కువైట్‌లో ఉన్న మృతుడి తల్లితో మాట్లాడి ఇండియాలో ఉన్న ఆమెను పంపిన ఏజెంట్ తో సంప్రదింపులు జరిపి ఆమెను ఇండియాకు వచ్చేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని కేంద్ర నోడల్ అధికారి కే.మాధవి సమన్వయకర్త గోళ్ళ రమేష్ తెలిపారు.

రామ్ చరణ్-ఉపాసన కొణిదెల దంపతులకు

## శుభాకాంక్షలు తెలిపిన నోకేష్



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మెగాపవర్ స్టార్ రామ్ చరణ్-ఉపాసన కొణిదెల దంపతులు ట్విన్స్‌కు జన్మనిచ్చిన శుభ సందర్భంగా శంకర వరప్రసాద్ గారు చిత్రం విజయవంతం కావడంతో అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన జనసేన నాయకులు శనివారం హైదరాబాదులో మంచాల నోకేష్ పద్మవిభూషణ్ మెగాస్టార్ కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నోకేష్ మాట్లాడుతూ కోనసీమ చిరంజీవి యువత, కోనసీమ రామ్ చరణ్ యువశక్తి ద్వారా పలు సమాజానికి పనికొచ్చే అభివృద్ధి కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

## జెసీపి ఆపరేటర్‌కి ఆర్థిక సహాయం చేసిన అక్షయ సేవ సంస్థ



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం మండలం మల్లాయిదొడ్డి గ్రామానికి చెందిన జెసిపి ఆపరేటర్ కముజు మురళీకృష్ణ జెసిపి రిపేరు చేస్తుండగా ప్రమాదవశాత్తు జేసిపీ కాలి మీద నుంచి వెళ్ళిపోవడం వలన కాలు తీసేయడం జరిగింది అని మురళీకృష్ణ గారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కారణంగా అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి 10000.రూపాయలు కే.పావని 1000. మిరియాల సుబ్బరాజు 500. మొత్తం 11,500 రూపాయలు అక్షయ సేవా సంస్థ సభ్యుల చేతుల మీదుగా మురళీకృష్ణ కి ఇవ్వడం జరిగింది అని దీనికి సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదములు సంస్థ తరుపున తెలియజేసారు.

## కుష్టు వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**లెప్రసీ వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ కలిగి ఉండాలి : సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈరోజు స్పర్శ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం సువార్త పేట లెప్రసీ కాలనీ నందు డీపీఎంఒ మాధవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో వాసంశెట్టి సత్యం పౌండెషన్ అధినేత వాసంశెట్టి సత్యం, జిల్లా కుష్టు నివారణ అధికారిణి డాక్టర్ భరత లక్ష్మి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవలసిన చర్యలు నిర్మూలించడంలో సిబ్బంది చేసిన సేవలను కొనియాడారు. ఈ కాలనీ సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు వాసంశెట్టి సత్యం, డాక్టర్ . భరతలక్ష్మి,సాపిరెడ్డి దొరబాబు, బక్కి రవీంద్ర, బత్తుల కోటేశ్వరరావు, భీమేశ్వర డెంటల్ హాస్పిటల్ అధినేత ఐతీ. క్రాంతి కుమార్ తదితరుల సౌజన్యం దుప్పట్లు, చీరలు, పంచెలు టవల్స్ పండ్లు రొట్టెలు మొదలగునవి పంపిణీ చేసారు, అలాగే RISDT కత్తిపూడి వారు ఎంసిఆర్ పాదరక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, గొల్లపల్లి కృష్ణ, పళ్ళ రామకృష్ణ , జాస్తి విజయలక్ష్మి, బ్రైట్ ఫ్యూచర్ ఇండియా ఆర్గనైజర్ రంగనాయకులు, విశ్రాంత ఐూమీూ. డి .కృష్ణారావు ఆరోగ్య సిబ్బంది, జక్ష. సూర్యారావు, రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోరమండల్ సేవలు అభినందనీయం : కలెక్టర్



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో 'కోరో విద్య' కార్యక్రమంలో భాగస్వామి కావడం చాలా సంతోషంగా ఉందని, వరుసగా రెండో ఏడాది ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్ని ఇస్తోందని జిల్లా కలెక్టర్ సమ్మోహన్ సగిలి పేర్కొన్నారు. శనివారం ఉదయం కోరమాండల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాకినాడ రూరల్ మండలంలోని 7 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 60 మంది విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే ప్రతిభ కనబరిచిన 120 మంది విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఇందులో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ. 5,000/-, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 3,500/- చొప్పున చెక్కులను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ కోరమాండల్ కేవలం ఎరువుల తయారీ కంపెనీ మాత్రమే కాదని, ఇదొక ఇన్స్టిట్యూషన్ అని కొనియాడారు. మిగతా కార్పొరేట్ కంపెనీలకు మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

**కోరమాండల్ సేవలు:**

కోరమాండల్ యూనిట్ హెడ్ కె.జగన్నాథం మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో బాలికల విద్యాభివృద్ధి కోసం "కోరో విద్య" నిర్వహిస్తున్నామని తెలిపారు. కోరమాండల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం.జ్ఞానసుందరం, హెచ్.ఆర్. జి.ఎం పి పద్మనాభం కలెక్టరుకు స్వాగతం పలికారు.

**కోరమాండల్ ఆసుపత్రి సందర్శన:**

అనంతరం కలెక్టర్ కోరమాండల్ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ సి.ఎం.ఓ ప్రమోద్ కుమార్, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ శ్రీమతి లావణ్య కుమారి మరియు ఇతర డాక్టర్లు ఆయనకు స్వాగతం పలికారు. ఆసుపత్రిలోని గైనకాలజీ, ఎన్.ఐ.సి.యు, చిన్నపిల్లల విభాగం, డెంటల్, ఆర్థోపెడిక్ వార్డులు, ఎం.ఆర్.ఐ స్కానింగ్, ఓ.పి విభాగం మరియు ఆపరేషన్ థియేటర్లను కలెక్టర్ పరిశీలించారు. కేవలం రూ.20/-లకే ఓ.పి సేవలు అందించడం ముదావహమని, ప్రజలకు నమ్మకమైన వైద్య సేవలు అందుతున్నాయని కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

**జి.జి.హెచ్‌కు వైద్య పరికరాల విరాళం:**

కాకినాడ జి.జి.హెచ్ కు కోరమాండల్ సంస్థ తరపున కీలకమైన వైద్య పరికరాలను (ఎస్ పి ఎన్ ఇన్ఫ్యూజన్ పంప్, సిరంజి ఇన్ఫ్యూజన్ పంప్, బై ఫేజిక్ డిఫిబ్రిలేటర్ విత్ ఏ.ఇ.డి) అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఏ.జి.ఎం వంశీకృష్ణ, సి.ఎస్.ఓ జి.సాయికృష్ణ, పి.ఆర్.ఓ వి.రవికుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే

# ఉపేక్షించేది లేదు..

## వైసిపి రూరల్ నాయకులను హెచ్చరించిన ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ తిమ్మాపురం జనసేన పార్టీ కార్యాలయంలో మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంతం నానాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ సంఘవిద్రోచారులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని వైయస్సార్ పార్టీ నాయకులను హెచ్చరించారు. గడిచిన రెండు రోజుల నుండి తిమ్మాపురం గ్రామంలో వైసీపీ పార్టీ చేస్తున్న పనులను ప్రజలే వీరికి తగ్గిన బుద్ధి చెప్తారని అన్నారు, గోవులను హత్య చేస్తున్నారంటే మీరు ఎంతకు దిగజారారో అర్థమవుతుందని, ఈ హత్యలకు పాల్పడిన ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని అన్నారు...కన్నబాబు చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలు గ్రహిస్తున్నారని, గొడవలకు కన్నబాబు ప్రమేయం ఉంటే కచ్చితంగా కన్నబాబును కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూత్వ వ్యాప్తి ఐక్యతకు సమిష్టిగా కృషి చేయాలి

### జిల్లా భాజపా పూర్వ అధ్యక్షుడు చిలుకూరి



**తుని, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజంలో హిందూ ఆధ్యాత్మిక, సౌహార్దత, ఐక్యత, సేవా భావం పెంపొందించేందుకు భారతీయ పౌరులు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేస్తూ ముందుకు కొనసాగాలని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రాంకుమార్ పిలుపును ఇచ్చారు. సమాజానికి సేవ చేసే లక్ష్యంతో ముందుకు సాగుతూ అవసరమైన వారికి తోడ్పాటును అందించడం తన వంతు బాధ్యతగా భావించి ప్రతీ నాయకుడూ సేవకు ముందుకు రావాలని ఆయన ఆహ్వానించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కేంద్రం తునిలోని గంగరాజు రైస్ మిల్లు వద్ద గవర సామాజిక భవనం శ్రీ రుద్రాక్ష సేవా సంఘం కార్యాలయంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తుని ఖండ్ ఆధ్వర్యంలో హిందూత్వ సద్భావనా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన చిలుకూరి రాంకుమార్ సభికులైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. నేను చదువుకునే రోజుల్లోనే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ హిందూత్వ భావజాలానికి ఆకర్షితుడనై సంఘ్ దగ్గరకు వెళ్ళి స్వచ్ఛందంగా సంఘ్ లో సభ్యుడిగా చేరాను. నన్ను వేరే ఎవరూ ప్రేరేపించలేదు. ప్రోత్సాహించ లేదు. చేరిన అనంతర కాలంలో హైదరాబాదు బేగంపేట్ నగర సంఘ్ చాలక్ గా సేవలను అందించాను. మన సంస్థ విధానంపై పూర్తి అవగాహన, పనిచేసిన అనుభవం నాకు ఉంది కాబట్టి మన జిల్లా సంఘ్ కార్యకలాపాల్లో మిగతా కార్యకర్తలు నా సేవలను ఉపయోగించు కోవచ్చని రాంకుమార్ తన ఆసక్తిని వ్యక్తం చేశారు. సమాజంలో కుల వ్యవస్థ ఉన్నప్పటికీ కూడా మన సంఘ్ కార్యకలాపాల్లో కులం ప్రాధాన్యం, ప్రస్తావన లేకుండా, ఏ కార్యకర్త కులం ఏమిటో కూడా తెలుసుకోకుండా మనం ముందుకు సాగిపోతూ ఉంటాం. మత మార్పిడి జరుగుతోంది. ఈ మత మార్పిడిని ఆపడానికి ఆయా కులాల పెద్దల సహాయం అవసరం ఔతోంది. ఈ ఒక్క విషయంలోనే మనకు కుల ప్రస్తావన అవసరం ఔతోంది. కులాలు అన్నింటినీ సమన్వయ పరుస్తూ వాటిని అన్నింటినీ ఐక్యం చేయడానికి కూడా మనం ఈ సమావేశాలను నిర్వహిస్తున్నాం. ఈ సమావేశాల ద్వారా మనకు ఆయా కులాల పెద్దలు మనకు పరిచయం అవుతున్నారు. అయినప్పటికీ కులానికి ఎట్టి ప్రాధాన్యత ఇవ్వకుండానే మనం సంఘ్ కార్యకలాపాల్లో ముందుకు ఐకమత్యంతో ముందుకు కొనసాగాలని దయతో అందరూ అర్థం చేసుకోవాలని చిలుకూరి వినమ్రంగా సభికులకు విజ్ఞప్తి చేశారు. చాలా రాష్ట్రాల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ హిందూత్వ భావన చాలా బలంగా ఉంది. అందువల్ల ఈ బలాన్ని మనం రాజకీయ అధికారం చేపట్టడంలో చూపించు కోవచ్చు. దురదృష్టకరమైన విషయం ఏమంటే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం సంఘ్ ప్రభావం చాలా బలహీనంగా ఉంది. అందువల్ల మన రాష్ట్రంలో మనలాంటి కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో హిందూత్వ భావజాల వ్యాప్తికి మరింత బలంగా కృషి చేస్తేనే తప్ప, ఎక్కువ సమయాన్ని కేటాయిస్తేనే తప్ప, ఎక్కువ మంది సభ్యులను చేర్చుకుని, మరింత ఎక్కువ మంది కార్యకర్తలను తయారు చేసుకుంటేనే తప్ప మిగతా రాష్ట్రాల్లోని మన సంఘ్ కార్యకలపాల ఉన్నత స్థాయికి మన ఆంధ్రప్రదేశ్ ను తీసుకుని వెళ్లలేమని కళ్ళ ముందున్న కఠిన వాస్తవాన్ని నిస్సంకోచంగా, నిర్మొహమాటంగా బహిర్గతం చేసారు. ఈ లోపాన్ని అధిగమించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాజంలో ఆధ్యాత్మిక, సౌహార్దత, ఐక్యత, సేవా భావాన్ని విస్తృతంగా పెంపొందించేందుకు రాష్ట్ర పౌరులు ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రాంకుమార్ మరోమారు పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గవర, యాదవ, ఎస్సీ, కాపు, విశ్వకర్మ తదితర కులాల పెద్దలు హాజరై తమ ఐక్యతను, సమరసత భావాన్ని చాటడంతో సభ విజయవంతం అయ్యింది. అనంతరం తునిలో పర్యటిస్తూ స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఇళ్ళ శివ కుటుంబ గృహాన్ని చిలుకూరి రామ్ కుమార్ సందర్శించారు. ఆ కుటుంబంలో ఆరోగ్య సమస్యతో చికిత్స పొందుతున్న ఓ చిన్నారిని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. ఆమెకు మెరుగైన చికిత్సను అందించడం కోసం రాంకుమార్ తన వంతు వ్యక్తి గత ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ, పార్టీ ఎప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

### వైభవోపేతం శంఖవరం

# పార్వతీ మల్లేశ్వర్ల కళ్యాణోత్సవం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరం శివాలయంలోని శ్రీ పార్వతీ మల్లేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణోత్సవాన్ని మాఘ మాసం బహుళ ఏకాదశి పర్వదినం గురువారం రాత్రి కనుల పండుగగా నిర్వహించారు. వధూ వరులైన స్వామి, అమ్మవార్లకు వేకువ జామునే సుప్రభాత సేవ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, ధ్వజారోహణం కార్యక్రమాలను ఆలయ అర్చకులు, తండ్రి తనయులైన రాంపల్లి బ్రహ్మానందశర్మ, కుమార్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. సుందరంగా అలంకరించిన పల్లకీలో స్వామి, అమ్మ వార్లను ఆశీనులను చేసి సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోని అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంనకు శంఖవరం శివాలయం దత్తత దేవాలయం కావడంతో అన్నవరం దేవస్థానం వేద పండితులు వివిఎస్ఆర్ కె శర్మ, జివివిఎస్ఎన్ శర్మ, దేవస్థానం వ్రత పురోహితులు కొంపెళ్ళ మూర్తి, గాధవర్జుల హరిహర శర్మ సంయుక్తంగా వేద మంత్రోచ్ఛారణలతో శ్రీ పార్వతీ మల్లేశ్వర స్వామివార్ల దివ్య కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో భక్తులు అత్యంత భక్తి, శ్రద్ధలతో, శివ నామస్మరణలతో స్వామి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణోత్సవం ఆద్యంతం స్వామి, అమ్మవార్ల సుగుణాలను, దంపతుల ఇరువురి వంశీకుల కీర్తిని వర్ణిస్తూ, కళ్యాణోత్సవం ప్రతిఫలం గూర్చి భక్తులకు వేద పండితులు వివరించారు. స్వామి, అమ్మవార్లకు అన్నవరం దేవస్థానంతోపాటు. శంఖవరంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ పర్వత కృష్ణ కూడా పట్టు వస్త్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవం తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు కుమార్ శర్మ స్వామి వారి ఆశీస్సులు అందించి, తీర్థ, ప్రసాదాలు అందచేసారు. జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణోత్సవాన్ని అన్నవరం దేవస్థానం పర్యవేక్షణాధికారి పప్పుల వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ కంచిబొట్ల రాంబాబు పర్యవేక్షించారు. స్వామి, అమ్మ వారల కళ్యాణం తిలకించేందుకు శంఖవరంతో పాటు పరిసర గ్రామాల భక్తులు కూడా హాజరు అయ్యారు.

# మనిషి రూపంలో శివలింగం..

## ఏడవ శతాబ్దం నాటి అద్భుత ఆలయం గురించి తెలుసా..?




సాధారణంగా ఏ శివాలయానికి వెళ్లినా మనకు దర్శనమిచ్చేది ఆ పరమేశ్వరుడి లింగ రూపం. కానీ మీరు ఎప్పుడైనా నిలువెత్తు విగ్రహ రూపంలో ఉన్న శివుడిని చూశారా..? లింగాభిషేకాలకు బదులు ఆ మానవ రూపానికే అభిషేకాలు జరిగే అరుదైన క్షేత్రం గురించి విన్నారా..? ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఆ ఆలయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. భారతదేశంలో ఎటు చూసినా శివుడు లింగాకారంలోని దర్శనం ఇస్తాడు. కానీ అక్కడ మాత్రం శివుడి మనిషి రూపంలో విగ్రహం ఉంటుంది. ఎక్కడ చూసినా శివాలయంలో శివలింగానికి పూజలు చేస్తుంటే.. అక్కడ మాత్రం నిలువెత్తు శివుడి విగ్రహానికి పూజలు చేస్తారు.. శ్రీ సత్య సాయి జిల్లా అమలాపురం మండలం హేమావతి గ్రామంలో మానవాకారంలో శివుడు భక్తులకు దర్శనమిస్తాడు. లింగ రూపంలో కాకుండా మానవాకారంలో శివుడు విగ్రహం ఉండడమే హేమావతి శివాలయం ప్రత్యేకత. దేశవ్యాప్తంగా శివరాత్రి పర్వదినాన లింగాభిషేకాలు శివలింగానికి పూజలు చేస్తుంటే.. ఈ శివరాత్రి పర్వదినాన హేమావతి శివాలయంలో నిలువెత్తు పరమేశ్వరుడి విగ్రహానికి పూజలు చేస్తుంటారు. దక్షిణ కాశీగా పిలవబడే హేమావతి శివాలయానికి ఎంతో విశిష్టత ఉంది. ఏడవ శతాబ్దంలో నొలంబరాజుల కాలంలో ఈ దేవాలయాన్ని నిర్మించారు. నొలంబరాజుకు సంతానం లేకపోవడంతో శివుడిన్ని పూజించగా శివుడు కలలో కనిపించి తనకు లింగాకారంలో కాకుండా మానవాకారంలో విగ్రహాన్ని ప్రతిష్టించాలని నొలంబరాజును శివుడు ఆజ్ఞాపించారట. శివుడి ఆజ్ఞతో నొలంబరాజు మానవాకారంలో శివుడి విగ్రహాన్ని ప్రతిష్టించడంతో ఆడ సంతానం కలిగిందని చరిత్రకారులు చెబుతున్నారు. అలా హేమావతిలో మానవాకారంలో శివుడి విగ్రహానికి అప్పటినుంచి పూజలు చేస్తూ వస్తున్నారు భక్తులు... ప్రతి శివరాత్రి పర్వదినాన మానవ రూపంలో ఉన్న శివుని దర్శించుకోవడానికి మడకశిర చుట్టుపక్కల ప్రాంతం నుంచే కాకుండా సరిహద్దు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా వేలాది మంది భక్తులు హేమావతి పరమేశ్వరుని దర్శించుకునేందుకు వస్తారు. ముఖ్యంగా శివరాత్రి సందర్భంగా హేమావతి గ్రామంలో ఏడు రోజులు పాటు శివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులు శివుడి అభిషేకం, అగ్నిగుండం చూసేందుకే పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు.

# గౌతమ్ కుటుంబానికి అండగా స్టీఫెన్ ఆనంద్ ఫౌండేషన్

### ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** మోకా గౌతమ్ అకాల మరణంతో తీరని శోకంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు స్టీఫెన్ ఆనంద్ ఫౌండేషన్ మానవత్వంతో ముందుకొచ్చింది. మృతుడు గౌతమ్ సోదరుడు రాజేష్ ఇమ్మానుయేల్ అభ్యర్థన మేరకు, ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్టీఫెన్ ఆనంద్ ఆదేశాలతో సంస్థ ప్రతినిధులు శనివారం గౌతమ్ తల్లిని పరామర్శించి అండగా నిలిచారు.కుటుంబ పోషణ భారంగా మారిన తరుణంలో, వారికి తక్షణ ఊరట కలిగించేలా ఫౌండేషన్ తరపున ఐదు వేలు నగదు సహాయం నెలకు సరిపడా రేషన్ సరుకులు,కూరగాయలు,25 కేజీల రైస్ బ్యాగ్అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గోగుల శ్రీనివాస్, పిల్లి తాతాజీ, నాది రాజేష్ లతో పాటు వాకలపుడి అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో డాక్టర్ స్టీఫెన్ ఆనంద్ ఎప్పుడూ ముందుంటారని, ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.గౌతమ్ అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఇలాంటి క్లిష్ట సమయంలో సాయం అందించిన ఫౌండేషన్ సభ్యులకు కుటుంబ సభ్యులు మరియు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాలెంటైన్స్ డే అంటే ప్రేమికుల రోజు మాత్రమే కాదు..



నరసాపురం ఆర్డీఓ దాసిరాజు ప్రేమికుల దినోత్సవానికి సరికొత్త నిర్వచనం ఇచ్చారు. ప్రేమికులు మాత్రమే జరుపుకునే రోజు కాదని, పేదలు, దివ్యాంగులతో ప్రేమను పంచుకోవడమే నిజమైన ప్రేమికుల రోజు అని ఆయన ఆచరణలో చూపారు. దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి, వారికి బహుమతులు అందించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2015 నుండి ఈ సంప్రదాయాన్ని పాటిస్తున్న ఆర్డీఓకు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఇది సమాజంలో ప్రేమ, సేవా భావాలను ప్రోత్సహిస్తుంది.వాలెంటైన్స్ డే అంటే ప్రేమికుల రోజు మాత్రమే కాదు.. ఈ అధికారి ఏం చేసారో తెలిస్తే సెల్యూట్ చేయాల్సిందే..! ప్రేమికుల దినోత్సవం అంటే ప్రేమికులు పార్క్ లు రెస్టారెంట్ ల చుట్టూ తిరుగుతూ కేక్ లు కట్ చేసి ఒకరికి ఒకరు గిఫ్ట్ ఇచ్చుకుంటూ ఎంజాయ్ చేస్తూ ఆనందిస్తూ ఉంటారు . ఇది కేవలం వయస్సులో ఉన్న యువతి, యువకులు, లేదా ప్రేమ వివాహాలు చేసుకుని విజయవంతంగా తమ దాంపత్య జీవితం గడుపుతున్నవారు. లేదా పీకల్లోతు ప్రేమలో మునిగిపోయిన వాళ్ళు మాత్రమే చేసుకునే వేడుకలు కాదు అంటున్నారు ఆ అధికారి. అంతే కాదు ఈ వేడుకలను వినూత్నంగా నిరవహిస్తుంటారు ఆయన. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం రెవెన్యూ డివిజన్ అధికారి దాసిరాజు తన కార్యాలయ సిబ్బంది తో కలసి ప్రేమికుల దినోత్సవం ను వెరైటీ గా దివ్యాంగుల మధ్య జరుపుకున్నారు . నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రేమికుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి దివ్యాంగులకు పంచడం తో పాటు వారికి ఎర్రగులాబీలు, స్వీట్స్ పంపిణీ చేశారు. ప్రేమికుల దినోత్సవం అంటే ప్రేమికులు జరుపుకునే రోజు మాత్రమే కాదని ప్రేమను పేదలు దివ్యాంగులతో పంచుకోవడం కూడా అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రేమికుల రోజును దివ్యాంగుల మధ్య జరుపుకోవడం తనకు చాలా ఆనందంగా ఉందని 2015 నుండి తాను ఎక్కడ ఉద్యోగం చేసినా పేదలు , దివ్యాంగుల మధ్య ప్రేమికుల దినోత్సవం నిరవహిస్తుంటానని అయిన చెబుతున్నారు. దీని ద్వారా వారి స్థితి గతులను తెలుసుకుని వారి జీవనం సుఖమయం చేయడమే తన ఉద్దేశం అంటున్నారు ..ఈ సందర్భంగా దివ్యాంగుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని త్వరలోనే పరిష్కరిస్తానని తెలియ చేశారు .ప్రేమికుల రోజుకు కొత్త నిర్వచనం చెప్పిన ఆర్డిఓ దాసిరాజుకు దివ్యాంగులు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్సాహంగా సాగిన ఎక్సైజ్ శాఖ క్రీడా పోటీలు

### రాష్ట్ర స్థాయికి క్రీడాకారుల ఎంపిక



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కాకినాడ, బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి) ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వార్షిక క్రీడా పోటీలు కాకినాడలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో రెండు రోజుల పాటు అట్టహాసంగా జరిగాయి. ఈ నెల 13, 14 తేదీల్లో జరిగిన ఈ పోటీలను ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ వై చైతన్య మురళి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.కామేశ్వరరావు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన వారిని త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్-2026కు జిల్లా బోర్డు తరపున ఎంపిక చేసినట్లు ప్రకటించారు.

**పోటాపోటీగా సాగిన క్రీడలు:**

ఉద్యోగుల కోసం 100, 200, 400, 800 మీటర్ల పరుగు పందెం, 400 మీటర్ల రిలే, వాలీబాల్, త్రోబాల్, క్రికెట్, కబడ్డీ, షటిల్, చెస్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడలతో పాటు.. హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్ వంటి ఈవెంట్లను కూడా నిర్వహించారు.

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలు:**

ఈ క్రీడల్లో కాకినాడ నార్త్ సి.ఐ వై.దుర్గా ప్రసాద్, మహిళా కానిస్టేబుళ్లు నీలిమ, జయశ్రీ, అలాగే పురుష కానిస్టేబుళు ఎ.దుర్గా ప్రసాద్, అగ్గి రాముడు, పి.శేషగిరి, ఎం.డి.ఎస్ అలీ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ కార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ అధ్యక్షులు పి. శివ ప్రసాద్, కానిస్టేబుల్స్ & హెడ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. శివ ప్రసాద్, మినిస్టీరియల్ అసోసియేషన్ అధ్యక్షులు జి. రత్నకుమార్ పర్యవేక్షించి విజయవంతం చేశారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

ఆదివారం, 15 ఫిబ్రవరి 2026
www.viswamvoice.com





# భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

**ప్రతి ఘాట్‌లో వైద్య శిబిరాలు... సమాచారా కేంద్రాలు - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**ఘాట్ల పరిశుభ్రతపై సంతృప్తి - అప్రమత్తంగా ఉండాలని పోలీసులు... నగర పాలక సంస్థ అధికారులకు సూచన**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహా శివరాత్రిని పురస్కరించుకుని గోదావరి నది పుణ్య స్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసినట్టు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా గోదావరి గట్టున ఉన్న మార్కండేయస్వామి ఆలయం, పుష్కర ఘాట్, కోటిలింగాల ఘాట్, కోటిలింగాల దేవస్థానం, సారంగధర మెట్ట ఆలయాలను ఈ రోజు రాత్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సందర్శించి భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగ సందర్భంగా గోదావరి నదిలో పుణ్యస్నానాలకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని కీలక ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి ఘాట్‌లో వైద్య శిబిరాలు, సమాచార కేంద్రాలు, తాగునీరు సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆ శాఖ అధికారులకు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఘాట్‌ల పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు, నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. భక్తుల భద్రత, సౌకర్యాలు ప్రధాన అంశాలుగా తీసుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే స్వామి వారి దర్శనం కోసం ఆలయాలకు వచ్చే భక్తులు తోపులాట లేకుండా ఇబ్బంది పడకుండా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆయా ఆలయ కమిటీలకు సూచించారు. అలాగే భక్తుల కోసం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనాలను ప్రసాదాలుగా వితరణ చేసే వారు, స్వచ్ఛంద సంస్థలు ట్రాఫిక్‌నకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. లక్షలాది మంది భక్తుల సంగమంతో రాజమహేంద్రవరం ఆధ్యాత్మికంగా వెల్లువిరుస్తుంది... ఇది రానున్న పుష్కరాలకు నాంది అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు, ఆలయ కమిటీల చైర్మన్లు, సభ్యులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

**డిప్యూటీ ఎంపీడీవో పదవి విరమణ కార్యక్రమంలో**

# పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్




**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంగంపేట మండలంలో డిప్యూటీ ఎంపీడీవోగా పసలపూడి వెంకటరత్నం ఉద్యోగ విధులను నిర్వహించి విరమణ పొందిన సందర్భంగా మండల కేంద్రం జీవీకే కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి సామ్యూల్ జవహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విరమణ పొందిన వెంకటరత్నం సుజ్ఞాన కుమారి దంపతులను శాలువాతో పూలమాలతో సన్మానించి సత్కరించారు. డిప్యూటీ ఎంపీడీవో పసలపూడి వెంకటరత్నం విధి నిర్వహణలో చూపిన నిజాయితీపట్ల రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ మాట్లాడుతూ స్నేహశీలి, మృదుస్వభావి గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగమైన విలేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఆయన ఉద్యోగాన్ని ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగి పంచాయతీ శాఖలో పనిచేసి ఉన్నతాధికారుల, ప్రజల ఆదరాభిమానాలను పొంది విధి నిర్వహణ ధర్మాన్ని ఎక్కడా తూచా తప్పకుండా ఎలాంటి ప్రలోభాలకు తలవంచకుండా విధి నిర్వహణలో ఇబ్బందులు ఎదురైనా చిరునవ్వుతో తన ధర్మాన్ని పాటించి ఆయన వ్యక్తిత్వంలో వృత్తికే వన్నెతెచ్చిన మంచి వ్యక్తి అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నేడు విరమణ పొందిన పసలపూడి వెంకటరత్నం సుజ్ఞాన కుమారి దంపతులు తమకు వచ్చిన జీతంలోనే కరోనా సమయంలో,వరదల సమయంలో,ఏజెన్సీ ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు అభినందనీయమని అని అన్నారు. పురుషోత్తపట్నం గ్రామంలో నిరుపేదలైన అనాథ లను,వృద్ధులను చేరదీసి ఆశ్రయం కల్పించి వారికి అండగా నిలబడి అట్టివారికి ఆహారాన్ని అందిస్తూ,విద్యను నేర్పిస్తూ సేవా కార్యక్రమాలు చేయడం మంచి పరిణామం అని అన్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మరికొంతమంది ఉద్యోగులు సేవా కార్యక్రమాలు చేయాలని అని అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహించి పదవి విరమణ వీడ్కోలు కార్యక్రామాన్ని వెంకటరత్నం బంధువులు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులు, నాయకులు శాలువా పూలదండలతో వెంకటరత్నం దంపతులను ఘనంగా సన్మానించారు.వెంకటరత్నం ఉద్యోగ విధి నిర్వహణలో ఎప్పుడూ ప్రజల,అధికారుల ఆదరాభిమానా లను పొందారని ఈ సందర్భంగా పలువురు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, అధికారులు, నాయకులు,విరమణ పొందిన డిప్యూటీ ఎంపీడీవో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 50వ వార్డులో మాజీ ఎంపీ మార్గాని భరత్ పర్యటన

**స్వర్గీయ గుత్తుల మురళి లేకపోవడం పార్టీకి తీరని లోటు.. - 50వ వార్డ్ గుత్తుల హర్షకు వార్డు బాధ్యతలు అప్పగింత**

**కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానం కైవసనం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక 50 వార్డు పర్యటనలో ముఖ్య అతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ గుత్తుల మురళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మురళి లేకుండా వార్డులో ఈ రకం సమావేశం పెట్టడం చాలా బాధాకరం అయినా మురళి తదనంతరం వార్డు బాధ్యతలను ఆయన కుమారుడైన హర్షకు అప్పగించడం జరుగుతుంది. సిటీలోని పార్టీ సభ్యులందరూ ఈ కుటుంబాన్ని అక్కున చేర్చుకుని సొంత తమ్ముడిలా హర్షను చూసుకోవాలని, ఒకప్పటి 50 వార్డుకి ఇప్పటి 50 వాడికి మొత్తం స్వరూపాన్ని మార్చివేసిన ఘనత స్వర్గీయ గుత్తుల మురళిదే, రోడ్లు డ్రెయిన్లు పార్కులు ఇలా వార్డు ను అత్యంత సుందరంగా మార్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మోసపూరిత హామీలు తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు. వేల కోట్ల అప్పులు, అభివృద్ధి శూన్యం, పైగా దేవుడిని అడ్డుపెట్టుకుని నీచమైన రాజకీయాలు, మాజీ మంత్రుల ఇళ్ల పైన దాడులు, అక్రమ అరెస్టులు ఇదీ నేటి పరిస్థితి. మన సిటీ విషయానికి వస్తే ఇక్కడ ఇంకో రెండు అడుగులు ముందుకువేసి అక్రమ సంపాదన, సొంత వ్యాపారాలు తప్ప ప్రజల సమస్యలు పట్టవు. మద్యం, ఇసుక, దందాలు గంజాయి బ్యాచ్లు, బ్లేడ్ బ్యాచులు, శిలాఫలకాలు ధ్వంసం ఇదే వీళ్ళ సంస్కృతి... త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు జగనన్న పార్టీ కి అండగా నిలిచి స్థానిక నేతలను గెలిపించాలని భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నాయకులు కార్యకర్తలు మహిళలు సిటీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**శ్రీ గౌతమీ జీవ కారుణ్య సంఘం, శ్రీ ఆదర్శ దివ్యాంగుల ఆశ్రమంలో**

# ఘనంగా పెదపాటి పుట్టినరోజు వేడుకలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం వైకాపా మండల సీనియర్ నాయకుడు పెదపాటీ రమేష్ (డాక్టర్ బాబు) 48వ పుట్టినరోజు వేడుకలను అట్టహాసాలకు దూరంగా రాజమహేంద్రవరం నామవరం సాటిలైట్ సిటీ పుణ్య క్షేత్రంలో ఉన్న శ్రీ ఆదర్శ దివ్యగుల ఆశ్రమంలో ఉంటున్న దివ్యాంగుల మధ్య జరుపుకున్నారు. ఉదయం టి.టిఫిన్లు,మధ్యాహ్నం, సాయంత్రం భోజనాలు ఉచితంగా ఏర్పాటు చేసి ఆశ్రమం వాసుల కోరిక మేరకు ఒక గ్యాస్ స్టవ్ ను,రెండు సీలింగ్ ఫ్యాన్లను ఉచితంగా అందజేసి కేకును కట్ చేసి,స్వీట్స్ పళ్ళు పంచి ఆశ్రమ వృద్ధులకు అనాథలకు పంచారు. అలాగే శ్రీ గౌతమి జీవకారుణ్య సంఘం నందు ఉంటున్న అనాథలకు, వృద్ధులకు 30 వేల రూపాయల విలువ చేసే ఇంగ్లీష్ మందులను వారికి ఉచితంగా అందించండం జరిగిందని ఈ నేపథ్యంలోని జీవకారుణ్య సంఘం నందు ఉంటున్న వృద్ధులకు, అనాథలకు భోజనాలు, స్వీట్స్ పళ్ళు పంచడం జరిగిందని పెదపాటి రమేష్ అన్నారు. పుట్టిన రోజు వేడుకలు అనగానే పార్టీలు రెస్టారెంట్ లు అంటూ వేలకు వేలు ఖర్చుపెట్టి జరుపుకోవడం కన్నా తల్లితండ్రులు లేని నిరాదరణకు గురైన వృద్ధులు మరియు చిన్నారుల మధ్య పుట్టిన రోజు జరుపుకోవడం సంతోషాన్ని ఇచ్చిందని ప్రతి ఒక్కరు సెలబ్రేషన్స్ పేరుతో డబ్బును వృథాగా ఖర్చుపెట్టడం కన్నా ఇలాంటి వారికి ఒక్కపూటైన భోజనం పెట్టీ కడుపు నింపి వారి కళ్లలో ఆనందాన్ని నింపాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాస్,అనంత రావు,దేవి రావు,నవీన్, మేరా,ఈవో తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు ఏబివిపి ఘన నివాళి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) రాజమండ్రి నగర శాఖ ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కాశ్మీర్లో జరిగినటువంటి పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లకు నేడు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నూజిల శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశంలో ఉన్నటువంటి అందరూ సురక్షితంగా ప్రశాంతంగా బ్రతకగలుగుతున్నామంటే దానికి బోర్డర్లో ఉన్నటువంటి వీర జవాన్ల యొక్క త్యాగఫలమే అటువంటి అమర్ జవాన్లకు నివాళులర్పించడం భారతదేశంలో నిర్వహిస్తున్న ప్రతి ఒక్క భారతీయుడు యొక్క కర్తవ్యం దేశం అన్ని రంగాలలో ముందుకు వెళుతూ ఆర్థికంగానూ అంతర్జాతీయ స్థాయిలోనూ అన్ని రంగాలలో ముందుకు వస్తుందంటే దానికి దేశంలో యువత కృషి ఎంతో ఉంటుంది అటువంటి యువతగా ఉన్న మీరు దేశం కోసం అమరులైన వీర జవాన్లకు నేడు ర్యాలీలో చేస్తుంటే దేశంలో లోపల ఉన్నటువంటి జవాన్ల తయారవ్వాలని వారన్నారు ఏబీవీపీ ఎప్పుడు నేషన్ ఫస్ట్ సెల్ఫ్ నెక్స్ట్ అనే టాక్ తో పనిచేస్తూ ఉంటుంది నిరంతరము అదేవిధంగా మనందరం కూడా ఈ యొక్క దేశం కోసం ఆలోచిస్తూ పనిచేయాలని కోరుకుంటున్నామన్నారు.

**కో- ఆపరేటివ్ వాలంటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

# రక్తదాన శిబిరం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలంలోని ముగ్గళ్ళ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ సమీపంలో రఘుదేవపురం గ్రామ సీఈవో గెడ్డం ప్రసాద్ ఆధ్వర్యంలో కో ఆపరేటివ్ బ్లడ్ డోనర్స్ మరియు వాలంటరీ అసోసియేషన్ వారి ప్రోత్సాహంతో స్వచ్ఛందా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో నందు 17 మంది బ్లడ్ డొనేషన్ చేయడం జరిగిందని సీఈవో గెడ్డం ప్రసాద్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా గెడ్డం ప్రసాద్ మాట్లాడుతూ అన్నదానం ఆకలిని తీరిస్తే రక్తదానం ప్రాణాలను కాపాడుతుందనే నినాదంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండల సీఈవోలు ఉత్సా హంగా పాల్గొని రక్తదానం చేశారని తెలిపారు. ది కోపరేటివ్ బ్లడ్ డోనర్స్ వాలంటరీ అసోసియేషన్ వారి సహకారంతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న అవసరమైన వారికి ఈ రక్తాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఈ నేపథ్యంలోనే రాజమహేంద్రవరానికి చెందిన డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పటల్ వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించామని శ్రీ రామా డెంటల్ వారిచే ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించామని మరియు మోహన్ డయాబెటిస్ వారిచే బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగానే మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అవార్ సుధాకర్, అసిస్టెంట్ రిజిస్టర్,అమలాపురం కోపరేటివ్ రిజిస్టర్, ముళ్ళపూడి చంద్రశేఖర్, కొవ్వూరు అసిస్టెంట్ రిజిస్టర్,సీతానగరం మండల సహకార సంఘం సీఈవోలు పాల్గొన్నారు.

# శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష : టౌన్ సీఐ దారం సురేష్



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా మండపేట టౌన్ పరిధిలో గల పలు శివాల యాలలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లను కమిటీ సభ్యులతో కలిసి టౌన్ సీఐ దారం సురేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ స్నాన ఘట్లను, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి గుడి కమిటీ సభ్యులతో చర్చించారు. శివాలయాల వద్ద పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. భక్తులందరూ పోలీస్ శాఖకు, ఆలయ కమిటీ సభ్యులకు సహకరించాలని కోరారు. ఎవరైన ఆకతాయిలు హద్దులు మిరి ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పలు శాఖల సమన్వయంతో శివరాత్రి ఏర్పాట్లు

**పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు : సిఐ దొరరాజు**



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పోలీస్ సర్కిల్ పరిధిలో శివరాత్రికి సంబంధించి బందోబస్త్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండపేట రూరల్ సి ఐ దొరరాజు పేర్కొన్నారు. మండపేట రూరల్ సర్కిల్ పరిధిలో రూరల్ సీఐ పి. దొరరాజు ఆధ్వర్యం లో భక్తుల సౌకర్యార్థం పటిష్ట బందోబస్త్ ఏర్పాట్లు చేపట్టారు. ఏడిద సంగమేశ్వరం, ద్వారపూడి, కేశవరం, పడమర ఖండ్రిక, కోరుమిల్లి, కపిలేశ్వరపురం, తాతపూడి, సోమేశ్వరం, వెదురుపాక సావరం, వెంటూరు, చెల్లూరు, పసలపూడి గ్రామాలలో మొత్తం 12 చోట్ల మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాయవరం ఎస్ ఐ సురేష్ బాబు, అంగర ఎస్ ఐ హరీష్, రూరల్ ఎస్ ఐ కిషోర్ ల ఆధ్వర్యం లో ఆయా ఆలయ కమిటీలు, దేవాదాయ శాఖ, పంచాయతీ, రేవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకొని, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు సి ఐ దొరరాజు పేర్కొన్నారు. దొంగతనాలు, ఈవ్‌టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా మఫ్టీలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

**జై భీమ్ రావు భారత్ పార్టీ**

# రాజమండ్రి ఇన్చార్జిగా ఉల్లం యేసు

**పార్టీని బలోపేతం చేసి పార్టీ ప్రతిష్ట పెంచుతా : ఉల్లం ఏసు**




**రాజమహేద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జై భీమ్ రావు భారత్ పార్టీ అధినేత, మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ సమక్షంలో నగరానికి చెందిన ఉల్లం ఏసు ఆ పార్టీలో చేరారు. యేసుకు రాజమహేద్రవరం నియోజక వర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఉల్లం ఏసు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు,ఆశయాలు నచ్చి ఆ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ భారత పార్టీ పీఏసీ చైర్మన్ ఏనుగు పల్లి కృష్ణ, పార్టీ ప్రధాన కార్యదర్శి పర్స సురేష్,పార్టీ ఉపాధ్యక్షులు దడిశెట్టి వీరబాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసి వెంకటరావు, సిద్ధాంతుల కొండబాబు, గారాత్రినాథ్, అరే చిన్ని, ఉల్లం రవి, వల్లూరి రాజేష్ పాల్గొన్నారని చెప్పారు. పార్టీ అధినేత జడ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరానని, ఆయన తనకు రాజమండ్రి నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారని తెలిపారు పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల్లో పార్టీ ప్రతిష్టను పెంచుతానని యేసు చెప్పారు.

# వాలీబాల్ క్రీడాకారుల ఎంపికలో సత్తా చాటిన రాయవరం విద్యార్థి

**అనకాపల్లిలో జరిగిన సెలక్షన్స్‌లో జాతీయ స్థాయికి ఎంపిక - హుబ్లీలో జరిగే జాతీయ వాలీబాల్ చాంపియన్ షిప్‌కు అర్హత**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరం లో గల శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థి పోలిశెట్టి భార్గవ్ వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా శుక్రవారం అనకాపల్లి లో నిర్వహించిన బాలురు, బాలికల 46వ సబ్ జూనియర్ జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్ సెలక్షన్స్ లో జాతీయ స్థాయికి ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విప్పర్తి శాంతి సునీత శనివారం తెలిపారు. ఫిబ్రవరి 24 నుండి మార్చి 01 వ తేదీ వరకు వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో హుబ్లీ వేదికగా జరిగే జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్ లో భార్గవ్ పాల్గొననున్నారని



తెలుపుతూ, తమ పాఠశాల లో చదువుతున్న విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగడం తమకు గర్వ కారణమని సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా క్రీడా కారుడు భార్గవ్ ను అతనికి తర్ఫీదు నిచ్చిన పీడీలు సిహెచ్. అజ్జిబాబు కే.శ్రీనివాసులును గ్రామ పెద్దలు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవి శెట్టి కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, తదితరులు అభినందనలు తెలిపారు.

# సినిమాలు లేవు..

## కానీ సోషల్ మీడియాలో ఫుల్ బిజీగా ప్రణీత సుభాష్



ప్రణీత సుభాష్.. హీరోయిన్‌గా సినిమాలు చేసి ప్రేక్షకులను విశేషంగా మెప్పించింది ఈ భామ. ఏం పిల్లో ఏం పిల్లడో సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమాలోనే తన అందంతో మెప్పించింది ఈ అందాల భామ. తర్వాత సిద్దార్థ్ సరసన తెలుగులో తను నటించిన బావ (2010) సినిమా తనకు మంచి పేరును తీసుకొచ్చింది. ప్రణీత సుభాష్.. హీరోయిన్ గా సినిమాలు చేసి ప్రేక్షకులను విశేషంగా మెప్పించింది ఈ భామ. ఏం పిల్లో ఏం పిల్లడో సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమాలోనే తన అందంతో మెప్పించింది ఈ అందాల భామ. తర్వాత సిద్దార్థ్ సరసన తెలుగులో తను నటించిన బావ (2010) సినిమా తనకు మంచి పేరును తీసుకొచ్చింది. ఆ తరువాత వరుసగా ఆఫర్స్ అందుకుంది. అందం అభినయం రెండింటితో క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆ మధ్యన హిందీలోనూ కొన్ని సినిమాలు చేసింది. కానీ అవి అంతగా ఆకట్టుకోలేదు. అయితే తెలుగులోనే ఈ ముద్దుగుమ్మ బాగా ఫేమస్. సిద్ధార్థ్, మహేష్ బాబు, ఎన్టీఆర్, పవన్ కల్యాణ్, రామ్, మంచు విష్ణు వంటి స్టార్ హీరోల సినిమాల్లో యాక్ట్ చేసింది అందాల తార. మెయిన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిన్నది ఆ తర్వాత సెకండ్ హీరోయిన్ గా అవకాశాలు అందుకుంది. ప్రస్తుతం ఈ చిన్నది సినిమాలు గ్యాప్ ఇచ్చింది. పెళ్లైన ఇద్దరు పిల్లలకు తల్లి అయ్యింది ప్రణీత. అయినా కూడా ఈ చిన్నదాని గ్లామర్ ఏ మాత్రం తగ్గలేదు. ఇక సినిమాలకు దూరం అయిన ఈ చిన్నది సోషల్ మీడియా ద్వారా అభిమానులకు ఎప్పుడూ టచ్ లో ఉంటుంది. పెళ్లినా కూడా గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది. తాజాగా మరోసారి క్రేజీ ఫోటోలు షేర్ చేసింది ఈ వయ్యారి భామ.

# 1000 కోట్లు అంటే ఒకప్పుడు అద్భుతం..



కానీ ఇప్పుడు అనుకుంటే ఆరంటే ఆరే రోజుల్లో వచ్చే వసూళ్లు. అంత ఈజీ అయిపోయింది మన వాళ్లకు థౌజెండ్ వాలా పేల్చడం. మరి ఇండియన్ స్క్రీన్‌పై నెక్ట్స్ 1000 కోట్లు వసూలు చేసే సినిమా ఏది..? అది కూడా మళ్లీ సౌత్‌కే సాధ్యమా..? ధురంధర్‌లా బాలీవుడ్ నుంచి మేమున్నాం అంటూ ఎవరైనా వస్తున్నారా..? చూద్దామా.. రెండేళ్ల కింద పుష్ప 2కు వచ్చిన వసూళ్లు చూసాక.. 1000 కోట్లు ఇంత ఈజీనా అనిపించింది. ఈ సినిమా కేవలం 6 రోజుల్లోనే 1000 కోట్లు.. ఫుల్ రన్‌లో 1700 కోట్లకు పైగా వసూలు చేసింది. దీనికి ముందు బాహుబలి 2, కేజియఫ్ 2, జవాన్, పఠాన్, కల్కి సినిమాలు మాత్రమే 1000 కోట్లు దాటాయి. పుష్ప 2 తర్వాత ధురంధర్ 2025లో 1000 కోట్ల రికార్డ్ అందుకుంది. ప్రస్తుతం సెట్స్‌పై ఉన్న సినిమాల్లో బాలీవుడ్ నుంచి కేవలం ధురంధర్ 2కు మాత్రమే 1000 కోట్ల క్లబ్‌లో చేరే ఛాన్స్ ఉంది. ఫస్ట్ పార్ట్ సృష్టించిన సంచలనం చూసాక.. రెండో పార్ట్‌కు 1000 కోట్లు పెద్ద కష్టమేం కాకపోవచ్చు. ఏ మాత్రం టాక్ బాగున్నా ధురంధర్ 2 ఈజీగా 2000 కోట్ల వరకు వసూలు చేస్తుందని అంచనా. అలాగే మార్చి 19న ధురంధర్ 2కు పోటీగా వస్తున్న టాక్సిక్ కూడా 1000 కోట్ల రేసులో ఉంది. టీజర్‌తోనే టాక్సిక్ రేంజ్ అర్థమైపోయింది. కంటెంట్ ఏ మాత్రం క్లిక్ అయినా.. కేజియఫ్ రికార్డుల్ని ఈజీగా తుడిచిపెట్టేలా ఉన్నారు యశ్. థౌజెండ్ వాలా రేసులో ముందున్నది సౌత్ ఇండస్ట్రీనే. ప్రభాస్ ఫౌజీతో పాటు స్పిరిట్ సినిమాకి కూడా 1000 కోట్ల ఛాన్స్ ఉంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్.. రామ్ చరణ్ పెద్ది రేంజ్ తక్కువేం కాదు.. ఇక లాస్ట్ బట్ నాట్ ది లీస్ట్.. వారణాసి ఎలాగూ ఉండనే ఉంది. తమిళం నుంచి 1000 కోట్ల సినిమా ఇప్పట్లో రావడం కష్టమే. మూడేళ్ళ కింద జైలర్ 600 కోట్ల దగ్గరే ఆగింది.. పార్ట్ 2 హిట్టైతే 1000 కోట్లు కష్టమేం కాకపోవచ్చు. అలాగే విజయ్ చివరి సినిమా జన నాయగన్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి. మొత్తానికి అంచనాలు అందుకుంటే ఈ మూడు నాలుగు సినిమాలకు థౌజెండ్ వాలా పేల్చే ఛాన్స్ ఉంది.

# అభిషేక్ ఆడతాడా లేదా..?




టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అమెరికాతో జరిగిన మ్యాచ్ సందర్భంగా అతని ఆరోగ్యం క్షీణించింది. దీని ఫలితంగా అతను ఆసుపత్రిలో చేరి నమీబియాతో ఆడలేకపోయాడు. అయితే, పాకిస్తాన్ జట్టుతో ఆడతాడో లేదా అనేది సందిగ్ధంగా మారింది. టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా భారత్, పాకిస్తాన్ హై ఓల్టేజీ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కు ఇంకా 24 గంటలు మాత్రమే మిగిలి ఉంది. రెండు జట్లు ఎలాంటి ప్లేయింగ్ 11తో బరిలోకి దిగుతారో చూడాలి. ఇందుకోసం ఆసక్తిగా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా, టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ చర్చలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. అతను ఫిట్ గా ఉన్నాడా, ఆడటానికి సిద్ధంగా ఉన్నాడా? టీం ఇండియా అతన్ని బరిలోకి దింపుతుందా? మ్యాచ్ కు ఒక రోజు ముందు, పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అఘా అభిషేక్ ఆడాలని తన కోరికను వ్యక్తం చేశాడు. ఆ తర్వాత భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పాక్ కెప్టెన్ కోరికను నెరవేర్చేందుకు ఫిక్స్ అయ్యాడు. ఈ మేరకు అభిషేక్ పాల్గొంటున్నట్లు ప్రకటించాడు. ఫిబ్రవరి 14వ తేదీ శనివారం, కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరిగే మ్యాచ్‌కు ఒక రోజు ముందు, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో అభిషేక్ శర్మ విషయంలో ఫుల్ క్లారిటీ ఇచ్చాడు. అయితే, దీనికి ముందు, పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ ఆఘా విలేకరుల సమావేశంలో కూడా ఈ ప్రశ్న తలెత్తింది. అభిషేక్ శర్మ లేకపోవడం పాకిస్తాన్ జట్టుకు ప్రయోజనం చేకూరుస్తుందా అని అడిగినప్పుడు, ఆఘా, "అభిషేక్ ఎంత మంచి ఆటగాడో మనందరికీ తెలుసు. మేం ఉత్తమ ఆటగాళ్లతో ఆడాలనుకుంటున్నాం. కాబట్టి రేపటి మ్యాచ్‌లో అతను ఆడాలని నేను కోరుకుంటున్నాను. అతను కోలుకుంటాడని, ఆడగలడని నేను ఆశిస్తున్నాను" అని అన్నాడు. కొద్దిసేపటి తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా మీడియా ముందు ప్రత్యక్షమయ్యాడు. అభిషేక్ పాల్గొనడం, పాకిస్తాన్ కెప్టెన్ ప్రకటనపై వ్యాఖ్యానించమని అడిగారు. భారత కెప్టెన్ రెండు ప్రశ్నలకు ఒకే ప్రకటనలో సమాధానమిచ్చాడు. "పాకిస్తాన్ కెప్టెన్ అభిషేక్ శర్మ ఆడాలని కోరుకుంటే, అతను ఖచ్చితంగా ఆడతాడు" అని సూర్యకుమార్ యాదవ్ అన్నాడు.

## టీ20 ప్రపంచకప్‌లో అన్ని రికార్డుల బ్రేక్ చేసిన

# 94 పరుగుల ఇన్నింగ్స్.. ఎవరో తెలుసా?



ఐర్లాండ్ కెప్టెన్ లోర్కాన్ టక్కర్ 94 పరుగుల ఇన్నింగ్స్‌తో తమ జట్టుకు సంబంధించిన అన్ని రికార్డులను బ్రేక్ చేశాడు. ప్రారంభంలోనే కొన్ని వికెట్లు కోల్పోయినా.. టక్కర్ ధైర్యంగా పోరాడాడు. ఇతర బ్యాటర్లు తడబడుతుండగా, టక్కర్ గారెత్ డెలానీతో కలిసి 101 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వరుస ఓటములకు ముగింపు పలుకుతూ, ఐర్లాండ్ ఎట్టకేలకు కొనసాగుతున్న టీ20 ప్రపంచ కప్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్ దశ మూడో మ్యాచ్‌లో ఓమన్‌తో తలపడిన ఐర్లాండ్ 96 పరుగుల తేడాతో క్లాసిక్ విజయాన్ని నమోదు చేసింది. లోర్కాన్ టక్కర్ అజేయంగా 94 పరుగులు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. మొదట బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, ఐర్లాండ్ ప్రారంభంలోనే కొన్ని వికెట్లు కోల్పోయింది. కానీ, కెప్టెన్ టక్కర్ ధైర్యంగా పోరాడాడు. ఇతర బ్యాటర్లు తడబడుతుండగా, టక్కర్ గారెత్ డెలానీతో కలిసి 101 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. టక్కర్ పవర్-హిట్టింగ్ ఓమన్ బౌలర్లకు పరీక్ష పెట్టాడు. ఐర్లాండ్ వారి ప్రత్యర్థులను అధిగమించడానికి సహాయపడింది. ఈ అజేయమైన ఆటతో, లోర్కాన్ టక్కర్ విజయాన్ని ఖాయం చేసుకోవడమే కాకుండా అనేక ఐకానిక్ మైలురాళ్లను కూడా సాధించాడు. ఓమన్‌తో జరిగిన ముఖాముఖిలో అతను బద్దలు కొట్టిన రికార్డుల పూర్తి జాబితాను ఓసారి చూద్దాం..

1) టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఐర్లాండ్ తరపున అత్యధిక వ్యక్తిగత స్కోర్..

గత మ్యాచ్‌లలో, ఐర్లాండ్ కొన్ని ప్రధాన హృదయ విదారకాలను ఎదుర్కొంది. ఓమన్‌పై అద్భుతమైన పునరాగమనం చేసింది. కెప్టెన్ లోర్కాన్ టక్కర్ అజేయమైన 94 పరుగులు కారణం. ఈ అద్భుతమైన ఆటతో, అతను 2022 టీ20 ప్రపంచ కప్‌లో స్కాట్లాండ్‌పై 72 పరుగులతో అజేయంగా నిలిచిన కర్టిస్ కాంఫర్‌ను అధిగమించాడు.

2) టీ20 ప్రపంచ కప్ చరిత్రలో ఐర్లాండ్ రెండవ అత్యధిక ఇన్నింగ్స్..

ఐర్లాండ్ కొన్ని ఐకానిక్ మైలురాళ్లను బద్దలు కొట్టడంతో కెప్టెన్ లోర్కాన్ టక్కర్ వ్యక్తిగత మైలురాళ్లను తాకలేదు. టక్కర్ అజేయంగా 94 పరుగులతో, ఐర్లాండ్ 235/5 భారీ స్కోరు చేసింది. ఇది టీ20 ప్రపంచ కప్ చరిత్రలో రెండవ అత్యధిక స్కోరుగా నిలిచింది. కెన్యాపై 260/6 స్కోరుతో శ్రీలంక మాత్రమే ఆ జట్టు ముందు నిలిచింది.

3) ఐర్లాండ్ టీ20ల్లో అత్యధిక ఇన్నింగ్స్ స్కోర్..

రీఎంట్రీ ఇంతకంటే మెరుగ్గా ఉండదు. ఎందుకంటే, ఐర్లాండ్ తుఫాన్ బ్యాటింగ్ ప్రదర్శనతో చరిత్ర సృష్టించింది. 235/5 స్కోరును నమోదు చేసి, తమ అత్యధిక ౨20× మొత్తాన్ని నమోదు చేసింది. దీనికి ముందు ఆ జట్టు 2023లో ఆస్ట్రియాపై 226/4 స్కోరు చేశారు.

4) టీ20 ప్రపంచ కప్‌లో కెప్టెన్‌గా లోర్కాన్ టక్కర్ రెండవ అత్యధిక స్కోర్‌లను నమోదు చేశాడు. ఐర్లాండ్ తొలి వైఫల్యాలతో ఇబ్బంది పడుతున్నప్పుడు, టక్కర్ రంగప్రవేశం చేసి జట్టును ముందుండి నడిపించాడు. తన 94 పరుగుల అజేయ ఇన్నింగ్స్‌తో, జట్టు తిరిగి పుంజుకుంది. బ్యాట్స్‌మన్ కెప్టెన్‌గా మరో మైలురాయిని చేరుకున్నాడు. దీంతో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను అధిగమించాడు.

5) తొలి టీ20 ప్రపంచ కప్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్‌గా టక్కర్ అత్యధిక స్కోర్..

పాల్ స్టిర్లింగ్ ఔట్ అయిన తర్వాత, ఐర్లాండ్‌కు ఒక నాయకుడు అవసరం అయ్యాడు. లోర్కాన్ టక్కర్ రంగంలోకి దిగాడు. జట్టును విజయానికి నడిపిస్తూ, అతను కెప్టెన్‌గా తన తొలి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన అజేయంగా 94 పరుగులు చేశాడు, T20 ప్రపంచ కప్ అరంగేట్రంలో ఒక కెప్టెన్ చేసిన అత్యధిక స్కోరును నమోదు చేశాడు.

6) 2026లో జరిగే టీ20 ప్రపంచ కప్‌లో ఐర్లాండ్ రెండవ అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. మొత్తం మీద ఆధిక్యంలో ఉన్న ఐర్లాండ్, ఒమన్‌ను కేవలం 139 పరుగులకే కట్టడి చేసి 96 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసింది. దీంతో ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచ కప్‌లో రెండవ అతిపెద్ద విజయాన్ని నమోదు చేశారు.

7) T20I ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లను నమోదు చేసిన ఐర్లాండ్..

మొదట బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, ఐర్లాండ్ భారీ హిట్‌లు ఒమన్ బౌలర్లపై ఒత్తిడిని కలిగించింది. ఇన్నింగ్స్‌లో 13 సిక్సర్లు బాది, T20I లలో మూడవసారి అత్యధిక సిక్సర్లు బాదింది.

8) టీ20 ప్రపంచ కప్‌లలో అత్యధిక సిక్సర్లు బాదిన నాల్గవ ఐర్లాండ్ బ్యాట్స్‌మన్‌గా లోర్కాన్ టక్కర్.. ఒమన్ బౌలింగ్ దాడిని ఎదుర్కొంటూ, లోర్కాన్ టక్కర్ తన డేంజరస్ హిట్టింగ్ చూపించాడు. నాలుగు భారీ సిక్సర్లు బాది టీ20 ప్రపంచ కప్‌లలో అత్యధిక సిక్సర్లు బాదిన నాల్గవ ఐర్లాండ్ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com